# ప్రజా గొంతుక

తెలుగు డిజిటల్ పత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ సంచిక :450 (కాంప్లిమెంటరీ కాపీ) మంగళవారం 27 ఆగస్టు 2024 పేజీలు : 12

Digital Edition



విలేకర్లు కావలెను

ప్రజా గొంతుక

దిన పత్రిక & చానల్‌లో తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాలకు స్టాఫ్ రిపోర్టర్లు మరియు అన్ని నియోజకవర్గలలో,మండలలో రిపోర్టర్లు కావలెను.

ఆసక్తి కలిగిన యువతి యువకులకు అవకాశం కలదు.

సంప్రదించండి 9948686969


## కాంగ్రెస్ ప్రభుత్వంలో విలేకరుల కు స్వేచ్ఛ

**ప్రజా గొంతుక డెస్క్**

నిజానిజాలను వెలికితీయడంలో పాత్రికేయులదే కీలకపాత్ర అని తెలంగాణ దేవాదాయ, గృహనిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచలో జెన్ కో కేటాయించిన స్థలంలో శ్యామల గోపాలన్ ఫౌండేషన్ చైర్మన్ సురేష్ రెడ్డి ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన ప్రెస్ క్లబ్‌ను స్థానిక ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావుతో కలిసి మంత్రి పొంగులేటి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ%ొ%. గత ప్రభుత్వానికి వ్యతిరేకంగా వార్తల రాసిన జర్నలిస్టులపై కేసులు పెట్టిన చరిత్ర ఉందని, తమ ప్రభుత్వంలో విలేకరులు స్వేచ్ఛగా వార్తలు రాసుకునే వీలుందన్నారు. ఆ ట్యూబులు ఈ ట్యూబులు పేరిట తమ ప్రభుత్వంపై బురద చల్లేవారు ఆత్మ విమర్శ చేసుకోవాలని సూచించారు.తప్పులు ప్రభుత్వం చేసిన ప్రతిపక్షం చేసిన విలేకరులు ధైర్యంగా వార్తలు రాసి ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. వైయస్ హయాంలో హైదరాబాదులో 72 ఎకరాల భూమిలో 1050 మంది విలేకరులకు ఇంటి పట్టాలు ఇచ్చిరాని%ొ% గత ప్రభుత్వంలో కోర్టులో విలేకరులకు స్థలాలు ఇచ్చే విధంగా తీర్పు వచ్చినా ప్రభుత్వం ఆ పని చేయలేదన్నారు.తమ ప్రభుత్వంలో త్వరలోనే జవహర్ సొసైటీకి ఈ స్థలాలను భారీ బహిరంగ సభ నిర్వహించి వారి సమక్షంలో అందజేస్తామన్నారు. కొన్ని పింక్ పేపర్లు తమపై వ్యతిరేకంగా వార్తలు రాసిన పట్టించుకోమన్నారు. రాష్ట్రవ్యాప్తంగా జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు ఇచ్చే బాధ్యత తమ ప్రభుత్వానిదేనన్నారు.అర్హులైన జర్నలిస్టులందరికీ అక్రిడేషన్లు ఇస్తామని హామీ ఇచ్చారు. గత ప్రభుత్వం మాటలు చెప్పిందని తమ ప్రభుత్వం చేతల ద్వారా చేస్తుందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా జర్నలిస్టులు ఎటువంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని సూచించారు.



## రేవంత్ కు జైలు కు వెళ్లే ముప్పు..




### సిపిఐ నారాయణ సంచలన వ్యాఖ్యలు

**ప్రజా గొంతుక డెస్క్**

సిపిఐ నారాయణ మరోసారి సంచలన వ్యాఖ్యలు చేసారు. హైదరాబాద్ లో హైడ్రా అక్రమ నిర్మాణాల కూల్చివేత పైన స్పందించారు. నాగార్జున ఎఫ్ఎఎల్లోనే నిర్మాణం చేశారని తెలిపారు.హైడ్రా పనితీరు అభినందనీయమని కొనియాడారు. ఎన్ కన్వెన్షన్ విషయంలో నాగార్జున నుంచి డబ్బులు వసూలు చేసి.. చెరువు నిర్మాణం చేయాలన్నారు. ఇదే సమయంలో ముఖ్యమంత్రి రేవంత్ పై ఒత్తిడి ఖాయమంటూనే కీలక హెచ్చరిక చేసారు.

హైడ్రా కూల్చివేతలతో బడా బాబులు అయినా జైలుకు వెళ్లాల్సి వస్తుంది..లేకుంటే వారి ఒత్తిడితో ముఖ్యమంత్రి రేవంత్ అయినా జైలుకు వెళ్లే ప్రమాదం ఉందని సీపీఐ నారాయణ సంచలన కామెంట్స్ చేసారు. రేవంత్ రెడ్డి పులి మీద సవారీ చేస్తున్నారని.. మధ్యలో ఆపేస్తే పులి తినేస్తుందని అన్నారు. శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా ఆయన జన్మస్థలం జైళ్లను బాగుచేయాలన్నారు. న్ కన్వెన్షన్ విషయంలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ బుసకొట్టి ఊరుకున్నారన్నారు. హైడ్రా పనితీరు అభినందనీయమని కొనియాడారు.ప్రభుత్వ ఆఫీస్లు కూడా కూల్చాలని ఎంఐఎం అంటోందన్నారు. ప్రభుత్వ కార్యాలయాలపై సీఎం రేవంత్ రెడ్డి అఖిలపక్ష సమావేశం పెట్టాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ కార్యాలయాలు ప్రజలకు సేవలు అందిస్తున్నాయన్నారు. ప్రైవేటు నిర్మాణలును ప్రభుత్వ సంస్థలతో పోల్చడం తప్పు అని నారాయణ పేర్కొన్నారు. కర్ణాటక సీఎం సిద్దరామయ్యను విచారణ చేయవచ్చని ఆ రాష్ట్ర గవర్నర్ చెప్పారన్నారు. గవర్నర్ కేంద్రానికి రాష్ట్రానికి మధ్య ఒక బ్రోకర్ అంటూ వ్యాఖ్యలు చేశారు.ఆర్ఎస్ఎస్ మోడీని మార్చే ప్రయత్నం చేస్తోందన్నారు. బ్యాంకులకు అప్పులు ఎగ్గొట్టిన వాళ్ళలో ఒక్క విజయ్ మాల్య తప్ప మిగితా అందరూ గుజరాత్ వల్లే అని తెలిపారు. ప్రధాని మోడీ దయాదాక్షణ్యాల వల్ల అదానీ పెరిగారన్నారు. ఆయన సొంతంగా ఎదగలేదన్నారు. సెబీ కూడా అదానీకి దాసోహం అయ్యిందన్నారు.



## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి అసదుద్దీన్ ఒవైసీ కృతజ్ఞతలు

**ప్రజా గొంతుక డెస్క్**

కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వం తీసుకొచ్చిన వర్ఫ్ చట్టసవరణ బిల్లుపై అభిప్రాయ సేకరణ చేశారు. ఈ సదర్భంగా అసదుద్దీన్ ఒవైసీ మాట్లాడారు. కేంద్రం తీసుకొచ్చిన వర్ఫ్ బోర్డు సవరణ బిల్లును దేశంలోనే మొదటగా తిరస్కరించిన రాష్ట్రం తెలంగాణ అని అన్నారు. బిల్లు తిరస్కరణకు మద్దతు ఇచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఈ సదర్భంగా అసదుద్దీన్ ఒవైసీ కృతజ్ఞతలు చెప్పారు.అంతకుముందు సీఎం రేవంత్ రెడ్డిని ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ కలిశారు. కలిసి వర్ఫ్ బోర్డు అంశంపై చర్చించారు. సీఎంను కలిసిన వారిలో అసదుద్దీన్తో పాటు ఆల్ ఇండియా ముస్లిం పర్సనల్ లా బోర్డ్ ప్రెసిడెంట్ ఖలీద్ సైఫుల్లా రెహ్మానీ ఉన్నారు. భూములను నియంత్రించడమే వర్ఫ్ బోర్డ్ పని అన్నారు. వాటి మీద ప్రభుత్వం నియంత్రించడానికి పూనుకోవడం సరికాదన్నారు. అవినీతిపై ఫిర్యాదులు వస్తే ప్రభుత్వం స్పందిస్తే బాగుంటుందని సూచించారు. హర్యానా, జమ్ము కశ్మీర్, మహారాష్ట్ర, ఝార?ండ్లో ఎన్నికలు జరుగుతున్నాయని, దుర్బుద్ధితో మత విభజనను సృష్టించి ఓట్లు పొందాలని బీజేపీ చూస్తోందని ఆరోపించారు.

## అభిమానిని సన్మానించిన మెగాస్టార్

**ప్రజా గొంతుక డెస్క్**



ఆగస్టు 22న మెగాస్టార్ చిరంజీవి పుట్టినరోజు సందర్భంగా ఈశ్వరయ్య అనే అభిమాని తిరుపతి నుంచి తిరుమల కొండ వరకు పొర్లు దండాలు పెట్టుకుంటూ వెళ్లి తన అభిమానాన్ని చాటుకున్నారు. ఈ విషయం తెలియగానే చిరంజీవి, ఈశ్వరయ్య, ఆయన కుటుంబ సభ్యులను హైదరాబాద్లోని తన ఇంటికి ప్రత్యేకంగా పిలిపించుకుని మాట్లాడారు. వారికి కుటుంబానికి పట్టు బట్టలు పెట్టి సత్కరించటం విశేషం. ఈ సందర్భంగా ఈశ్వరయ్య కుటుంబానికి అండగా ఉంటానని మెగాస్టార్ చిరంజీవి హామీ ఇచ్చారు.

సోమవారం రోజున చిరంజీవి అయ్యప్ప మాలను ధరించారు. ప్రతీ ఏడాది అయ్యప్ప మాలను ధరించే ఆయన ఈ ఏడాది కూడా మాలను ధరించారు. మాలధారణలోనూ ఈశ్వరయ్య కుటుంబంతో చిరంజీవి కలిసి మాట్లాడారు. సాధారణంగా చిరంజీవి తన హార్డ్ కోర్ అభిమానులకు ఎప్పుడూ అండగా నిలుస్తుంటారు. చాలా సందర్భాల్లో ఇది నిరూపణ అయ్యింది. ఇప్పుడు ఈశ్వరయ్య గురించి తెలియగానే మరోసారి మెగాస్టార్ ఆయన్ని ప్రత్యేకంగా కలుసుకున్నారు. గతంలో ఈశ్వరయ్య తిరుపతి నుంచి మెగాస్టార్ ఇంటి వరకు సైకిల్ యాత్రను నిర్వహించారు.

## రుణమాఫీకాని రైతులకు ప్రభుత్వం తీపికబురు

**ప్రజా గొంతుక డెస్క్**



రుణమాఫీకాని రైతులకు ప్రభుత్వం తీపికబురు చెప్పింది. అర్హులై ఉండి ఇతర కారణాల వల్ల రుణమాఫీ కానీ రైతుల ఇళ్లకు వెళ్లి వివరాలు తీసుకోనున్నారు.దీనికోసం ప్రత్యేకంగా రైతు భరోసా పంట రుణమాఫీ యాప్ ను రాష్ట్ర వ్యవసాయ శాఖ పొందించింది. ఈ యాప్ ను ఆదివారం అన్ని జిల్లాల వ్యవసాయాధికారులు, డివిజన్, మండల అధికారులు, విస్తరణాధికారులకు పంపించారు. రుణమాఫీ వర్తించని వారి ఇంటికి వెళ్లి క్షేత్రస్థాయి సమాచారం తెలుసుకుని యాప్ లో స్థానిక పంచాయతీ కార్యదర్శి సంతకం తీసుకోవాలని సూచించింది. ఈ యాప్ ను ప్రయోగాత్మకంగా కొందరి రైతుల వివరాలను నమోదు చేసి పరీక్షించాలని అధికారులను ఆదేశించింది.

మంగళవారం నుంచి సర్వే ద్వారా యాప్ లో వివరాల నమోదు ప్రక్రియ ప్రారంభం కానుంది. రూ. 2లక్షల వరకు రుణమాఫీ చేసినా తమకు మాఫీ కాలేదని రైతులు వ్యవసాయశాఖ అధికారులకు ఫిర్యాదు చేశారు. వారి అకౌంట్లను చెక్ చేసినప్పుడు రేషన్ కార్డు లేదని, చాలా మందికి కుటుంబ నిర్ధారణ కావాల్సి ఉందనే కారణాలు తెలిసాయి. రుణమాఫీ వర్తించని వారి ఫిర్యాదుల పరిష్కారానికి ప్రత్యేక యాప్ ను రూపొందిస్తామని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రకటించిన సంగతి తెలిసిందే

## 100 కోట్ల రూపాయల కలెక్షన్స్ మార్కు...

**ప్రజా గొంతుక డెస్క్**



విలక్షణ నటుడు చియాన్ విక్రమ్ హీరోగా నటించిన భారీ పీరియాడిక్ యాక్షన్ డ్రామా 'తంగలాన్' ఇటీవల ప్రేక్షకుల ముందుకొచ్చి ఘన విజయాన్ని సాధించింది. చియాన్ విక్రమ్ కెరీర్లో 26 కోట్ల రూపాయల బిగ్గెస్ట్ ఓపెనింగ్ డే కలెక్షన్స్ అందుకుంది. కొత్త మూవీస్ రిలీజ్ అవుతున్నా 'తంగలాన్' సినిమా సెకండ్ వీక్ లో తమిళనాడు, ఏపీ, తెలంగాణ అంతటా స్ట్రాంగ్ హోల్డ్తో బాక్సాఫీస్ వద్ద దూసుకెళ్తొంది. ఈ సినిమా తాజాగా 100 కోట్ల రూపాయల కలెక్షన్స్ మార్కు చేరుకోనుంది. ఈ నెల 30న నార్త్ లో "తంగలాన్" రిలీజ్కు రెడీ అవుతోంది. ఈ క్రమంలోనే ఇప్పుడు తంగలాన్ చిత్రం హిందీ వెర్షన్ రిలీజ్కు సిద్ధమైంది. ఈ మేరకు 'బంగారు వీరుడు ఉత్తర భారత దేశానికి ఆగస్టు 30న వస్తున్నాడు. ఈ ఎపిక్ స్టోరీని చూసి ఆనందించేందుకు సిద్ధంగా ఉండండి' అంటూ పోస్ట్ పెట్టారు.


రెండో వారంలో 'తంగలాన్' సినిమాకు తెలంగాణ, ఏపీలో అదనంగా 141 థియేటర్స్ పెరిగాయి. ఈ మూవీకి పా రంజిత్ దర్శకత్వం వహించాడు. నీలమ్ ప్రొడక్షన్స్తో కలిసి స్టూడియో గ్రీన్ ఫిలింస్ బ్యానర్పై ప్రముఖ నిర్మాత కేఈ జ్ఞానవేల్ రాజా నిర్మించారు. ఈ సినిమాలో పార్వతీ తిరువోతు, మాళవిక మోహనన్ హీరోయిన్లుగా నటించి మెప్పించారు. భారీ అంచనాల మధ్య ఈ నెల 15న తెలుగుతో పాటు తమిళం, కన్నడ భాషల్లో విడుదలైన సంగతి తెలిసిందే. 'తంగలాన్' సినిమా భారీ నిర్మాణ విలువలు, చియాన్ విక్రమ్ అద్భుత నటనతో ప్రేక్షకులకు సరికొత్త అనుభూతిని కలిగిస్తోంది. ఈ చిత్రానికి జీవీ ప్రకాష్ కుమార్ సంగీతం అందించారు.

# నిరుపేద కుటుంబానికి ఎమ్మెల్యే తుడి మేఘరెడ్డి అభయ హస్తం



గోపాల్ పేట్:-మండల కేంద్రంలోని రామ్ నగర్ కాలనీ కి చెందిన ఎంగరిగాళ్ళ గోకరం(63) గత కొన్ని నెలల గా అనారోగ్యంతో బాధపడుతూ ఆదివారం రాత్రి మృతి చెందాడు. ఈ విషయాన్ని గోపాల్ పేట్, రేవల్లి మండలాల కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి సత్యశీలా రెడ్డి ఎమ్మెల్యే మెగా రెడ్డి దృష్టికి తీసుకెళ్లగా స్పందించిన ఎమ్మెల్యే తక్షణమే బాధితుడి కుటుంబానికి 5000 రూపాయల ఆర్థిక సాయం స్థానిక నాయకుల చేత భర్యా మశమ్మ కు అందజేశారు. ఈ కార్యక్రమంలో టౌన్ అధ్యక్షుడు శివన్న,కేతపల్లి వెంకటయ్య,మాజీ వైస్ ఎంపీపీ చంద్రశేఖర్,మండల సోషల్ మీడియా కోఆర్డినేటర్ ప్రవీణ్ కుమార్, తెలుగు బాలయ్య, కొంకాలి వెంకటేష్, బైండ్ల భాస్కర్, కొంకలి రవి, శ్రీశైలం, కుటుంబ సభ్యులు పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# అంబేద్కర్ విగ్రహావిష్కరణకు ఆర్థిక సహాయం.



అందజేసిన శివంపేట మండల పాక్స్ చైర్మన్ చింతల వెంకట్రాంరెడ్డి.

శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, ఆగస్టు 26:

మెదక్ జిల్లా.శివంపేట మండలం, పాంబండ గ్రామంలో సెప్టెంబర్ 1వ తేదీన శ్రీ డాక్టర్.బిఆర్. బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహా ఆవిష్కరణ సందర్భంగా శివంపేట మండల పాక్స్ చైర్మన్ చింతల వెంకట్రాంరెడ్డి 30,000 వేల రూపాయలు నగదు విరాళం అందజేయడం జరిగింది. అలాగే సెప్టెంబర్ 1వ తేదీన జరిగే ఆవిష్కరణ కార్యక్రమానికి పాంబండ అంబేద్కర్ యూత్ సభ్యులు ఆహ్వానించడం జరిగింది.ఈ కార్యక్రమంలో పాక్స్ వైస్ చైర్మన్ వేణుగోపాల్ రెడ్డి, బొల్లారం కుమార్,రవీందర్ రెడ్డి, గుండు వేణు, కుల్ల వెంకటేష్,శ్రీనివాస్,నాగరాజ, రాములు తదితరులు పాల్గొనడం జరిగింది.

# ఘనంగా కృష్ణస్వామి ముదిరాజ్ జయంతి

అణగారిన వర్గాల ప్రజల కోసం అహర్నిశలు కృషి చేసిన మహెూన్నత వ్యక్తి కృష్ణస్వామి ముదిరాజ్

రాష్ట్ర యువత ముదిరాజ్ సంఘం ఉపాధ్యక్షులు యంవి.బుగ్గయ్య





కుల్కచర్ల, ప్రజా గొంతుక (ఘంటసాల): వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల కేంద్రంలో రాష్ట్ర యువత ముదిరాజ్ సంఘం ఉపాధ్యక్షులు బుగ్గయ్య ఆధ్వర్యంలో అణగారిన వర్గాల ప్రజల కోసం అహర్నిశలు కృషి చేసిన మహెూన్నత వ్యక్తి,హైదరాబాద్ అవసరాలను గుర్తించిన తొలి మేయర్ కోర్వి కృష్ణస్వామి ముదిరాజ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించినారు.సమ సమాజ స్థాపన కోసం హర్నిశలు కృషి చేసిన మహెూన్నతమైన వ్యక్తి కోర్వి కృష్ణ స్వామి ముదిరాజ్ అని పలువురు కొనియాడారు.ముదిరాజ్ లు విడిచిపెట్టిన సాహిత్య సంపదను సంరక్షించడామే ధ్యేయంగా ప్రజల్లో జాతి సంపాదన కాపాడేందుకు తన రచనల ద్వారా ప్రతిష్ఠాత్మకమైన భావజాలాన్ని వ్యాప్తి చేయడానికి ప్రచారం కోసం (కృష్ణ స్వామి ముదిరాజ్ మెమోరియల్ ట్రస్ట్ పేరుతో ట్రస్ట్)ను ఏర్పాటు చేశారు.2000 సంవత్సరం కృష్ణస్వామి ముదిన్ సెలబ్రేషన్స్ హైదరాబాద్ కు 25 ఏళ్ల పాటు కార్పొరేటర్గా సేవలందించిన ప్రముఖ రాజకీయవేత్త,మేయర్ అన్నారు.విశిష్ట పనితీరుతో ప్రముఖ రాజకీయవేత్త మాత్రమే కాదు.భారత స్వాతంత్ర ఉద్యమం యొక్క ముసాయిదా రూపకల్పన కోసం భారతదేశం యొక్క జాతీయంగా ఎంపిక చేయబడిన(18)సభ్యుల ప్యానెల్ లో ఒక ముఖ్య వ్యక్తి, ఈయన ఒక గొప్ప విద్యావేత్త,ప్రముఖ పాత్రికేయుడు అన్నింటికంటే మించి అత్యంత ప్రసిద్ధ సాహిత్య రచనల ద్వార సమసమాజ స్థాపన కోసం పిక్టోరియల్ హైదరాబాద్(రెండు సంపుటలలో)30 ఏళ్ల హైదరాబాద్ రాజకీయ పోరాటం చేసిన ఆయనకు ముదిరాజ్ జాతి చరిత్ర యావత్ భారతావనికి తెలియపరిచారు.అతను హైదరాబాద్ 7వ నిజాంమీర్ ఉస్మాన్ అలీఖాన్ బహదూర్ పాలనలో ప్రముఖ రచయితగా పనిచేశారు.ఈ కార్యక్రమంలో ఏఐటిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు జానకి రాంచౌహన్,పిఎస్పిఎన్ వ్యవస్థాపకులు రాఘవేందర్ గౌడ్,మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ తుప్పలి వెంకటేశం,మైనార్టీ జిల్లా అధ్యక్షుడు మహమ్మద్ రుక్మొద్దీన్,దళిత సంఘాల నాయకులు వినోద్ కుమార్,మహేష్,జానీ,రవి,ప్రవీణ్,రమేష్,గిరిజన సంఘాల నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి.

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు ప్రజలందరూ సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని మండల వైద్యాధికారి డాక్టర్ శివకుమార్ సూచించారు. మండలంలోని అశోక్ నగర్ లో. తొగ్గూడెం లో వైద్య శిబిరం నిర్వహించారు. జ్వరాలు,దగ్గు జలుబు మరియు తీవ్రమైన ఒళ్ళు నొప్పులతో బాధపడుతున్న వ్యక్తులకి మరియు దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న ప్రజలకు వైద్య పరీక్షలు చేసి మందులను పంపిణీ చేశారు.ఆశాల సహాయంతో ఇంటింటికి తిరిగి జ్వరాలపై సర్వే చేయించారు. ఈ సందర్భంగా పరిసర ప్రాంతాలలో శుభ్రతపై ప్రజలకు అవగాహన కల్పించారు. ప్రతి ఇంటి చుట్టుపక్కల పరిసర ప్రాంతాల్లో నీరు నిలవలు లేకుండా చూసుకోవాలని మరియు కాచి చల్లార్చిన నీటిని మాత్రమే తాగాలని సూచించారు. ఆరోగ్య విషయంలో ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు.ఈ వైద్య శిబిరాలలో డాక్టర్ శివకుమార్, డిప్యూటీ ఆఫీస్ హెచ్.ఈ.ఓ గొంది వెంకటేశ్వర్లు, హెచ్.వి.జానకి, హెల్త్ అసిస్టెంట్ ఉమేష్, ఎం.ఎల్.హెచ్.పి హిమ బిందు, వెంకటలక్ష్మి, ఏఎన్ఎంలు విజయ లలిత, అనసుర్య, పార్వతి, 104 శ్రీకాంత్ మరియు ఆశాలు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే ను కలిసిన పోలీసు అధికారులు



ప్రజాగొంతుక ప్రతినిధి తొర్రూర్

ఆగస్టు:26


మహబూబాబాద్ జిల్లా తొర్రురు పట్టణ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే యశస్విని ఝాన్సి రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన తొర్రురు నూతన సిఐ కె .జగదీష్ , నూతన ఎసై ఉపేందర్. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ శాంతి భద్రత పరిరక్షనే ధ్యేయంగా పని చెయ్యాలని, పోలీసులంటే ప్రజలకు మరింత నమ్మకం పెరగాలని,నేర రహిత ప్రాంతంగా తొర్రురు సర్కిల్ ని తీర్చిదిద్దాలని కోరారు.

# ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ సహకారంతో అభివృద్ధి పథంలో శంషాబాద్ మున్సిపాలిటీ



సిసి రోడ్డు పనులను ప్రారంభించిన యువ నాయకులు తోకల మురళి కృష్ణ

ప్రజా గొంతుక /రంగా రెడ్డి జిల్లా బ్యూరో



శంషాబాద్ మున్సిపాలిటీలోని 8వ వార్డుల్లో పోచమ్మ బస్తీ,ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మున్సిపల్ చైర్మన్ కోలన్. సుష్మ మహేందర్ రెడ్డి, ఎనిమిదో వార్డు కౌన్సిలర్ తోకల విజయలక్ష్మి సహకారముతో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ సిసి రోడ్డు పనులను ప్రారంభించిన యువ నాయకులు తోకల మురళీకృష్ణ. ఈ సందర్భంగా యువ నాయకులు మురళి కృష్ణ మాట్లాడుతూ శంషాబాద్ మున్సిపాలిటీ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ సహకారంతో ఆదర్శ మున్సిపాలిటీగా అభివృద్ధి చెందుతుందని, అలాగే 8వ వార్డు కూడా అభివృద్ధి పదంలో చెందుతుందని, ఎమ్మెల్యే సహకారంతో మరిన్ని అభివృద్ధి పనులు చేస్తామని ఈ సందర్భంగా అన్నారు. ఈ సందర్భంగా కాలనీ ప్రజలు మాట్లాడుతూ.8వ వార్డు అభివృద్ధి చేయుచున్న కౌన్సిలర్ విజయలక్ష్మి యువ నాయకులు తోకల మురళి కృష్ణ, ధన్యవాదాలు తెలియజేసిన కాలనీ ప్రజలు యువకులు. కార్యక్రమంలో పాల్గొన్న వారు. బిజెపి సీనియర్ నాయకులు శీలం రవి, నవీన్, శివ, శీలం వివేకానంద, ప్రవీణ్, పాల్గొన్నారు

# శ్రీ శ్రీ శ్రీ ముత్యాలమ్మ నల్ల పోచమ్మ బోనాలు తొట్టెల ఊరేగింపు కార్యక్రమం.

ముఖ్య అతిథిగా హాజరైన నర్సాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి.

శివంపేట మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు.

శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, ఆగస్టు 26 :



మెదక్ జిల్లా. శివంపేట మండలం, పోతులబోగూడ గ్రామంలో శ్రీ శ్రీ శ్రీ ముత్యాలమ్మ, నల్ల పోచమ్మ బోనాలు తొట్టేల ఊరేగింపు కార్యక్రమంలో పాల్గొని అమ్మవార్లను దర్శించుకుని, గ్రామ ప్రజలందరూ సుఖ సంతోషాలతో,పాడిపంటలతో ఆయురారోగ్యాలతో ఉండాలని, అమ్మవాలను మనసారా ప్రార్థించారు. మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్,నర్సాపూర్ నియోజకవర్గ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి.ఈ కార్యక్రమంలో టిపీసీసీ రాష్ట్ర నాయకురాలు సుహాసిని రెడ్డి , ప్రముఖ సంఘ సేవకులు మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు బండారి గంగాధర్, మండల పాక్స్ చైర్మన్ చింతల వెంకట్రామ్ రెడ్డి ,కరుణాకర్ రెడ్డి,నవీన్ గుప్త,కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# జిట్టా బాలకృష్ణారెడ్డి ని పరామర్శించిన మాజీ మంత్రి జగదీష్ రెడ్డి

ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్



అనారోగ్యం కారణంగా గత కొన్ని రోజులుగా హైదరాబాద్ లోని యశోద హాస్పిటల్లో చికిత్స పొందుతున్న తెలంగాణ ఉద్యమ నాయకులు పార్టీ సీనియర్ నాయకులు జిట్టా బాలకృష్ణా రెడ్డిని ఉమ్మడి నల్గొండ జిల్లా నాయకులతో కలిసి జగదీష్ రెడ్డి పరామర్శించారు,ఆయనకు అందిస్తున్న వైద్యం వివరాలను డాక్టర్లను అడిగి తెలుసుకున్నారు. మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్లను కోరారు. అదే విధంగా జిట్టా బాలకృష్ణా రెడ్డి కుటుంబ సభ్యులతోనూ మాట్లాడారు. ధైర్యంగా ఉండాలని, జిట్టా కోలుకుంటున్నారని వారిని తెలిపారు.

# ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిని కలిసిన వంజరి కొండల్.



శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, ఆగస్టు 26:

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసిన శివంపేట మండల కేంద్రానికి చెందిన వంజరి కొండల్,ఆయన తనయులు వంజరి ఆకాష్,వంజరి ధనుష్ అక్కడ ఆంధ్రప్రదేశ్ లో జాబ్ పరపసన్న పెద్ద కుమారుడైన వంజరి ఆకాష్ గురించి మాట్లాడడం జరిగింది. దీనికి సానుకూలంగా స్పందించిన ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపిన మీ అందరి శ్రేయోభిలాషి వంజరి కొండల్.

# నర్సాపూర్ మాజ ఎమ్మెల్యే కామ్రేడ్ విట్టల్ రెడ్డి 112 జయంతి.

శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, ఆగస్టు 26 :

మెదక్ జిల్లా.నర్సాపూర్ ఎమ్మెల్యేగా పనిచేసిన కామ్రేడ్ విట్టల్ రెడ్డి 112వ జయంతి సందర్భంగా మనస్ఫూర్తిగా నివాళులర్పించిన శివంపేట మండల సీనియర్ రాజకీయ నాయకుడు వంజరి కొండల్, పేద ప్రజల కోసం, బడుగు బలహీన వర్గాల కోసం, అహర్నిశలు శ్రమించి నర్సాపూర్ నియోజకవర్గ అభివృద్ధికి తోడ్పడిన నాయకుడు నర్సాపూర్ మాజీ ఎమ్మెల్యే స్వర్గీయ విట్టల్ రెడ్డి.



# భారతరత్న సేయింట్ మాథర్ తెరిస్సా సేవలు చిరస్మరణీయం

సి. ఐ. వై.సురేందర్ రెడ్డి చేతుల మీదుగా రోగులకు పండ్ల పంపిణి చేశారు
ఉమ్మడి నల్గొండ జిల్లా (ఏ.ఐ. ఎఫ్.యం. టి.యస్. ఓ )అధ్యక్షులు బిషప్ దుర్గం ప్రభాకర్



ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట: పెన్ పహాడ్ మండల కేంద్రం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు మథర్ థెరిస్సా 114 వ జన్మదిన వేడుక సందర్భంగా ఆల్ ఇండియా ఫెడరేషన్ ఆఫ్ మథర్ థెరిస్సా సోషల్ ఆర్గనైజెషన్" నల్గొండ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు బిషప్ దుర్గం ప్రభాకర్ ఆధ్వర్యంలో సూర్యాపేట రూరల్ సి. ఐ.వై.సురేందర్ రెడ్డి, డాక్టర్ కె. శ్రవంతి, పెన్ పహాడ్ యస్. ఐ. పెటిక రవీందర్ చేతుల మీదుగా రోగులకు పండ్ల పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మథర్ తెరిస్సా సేవలు చిరస్మరణీయం అనీ సమాజంలో ఆమె సేవా ప్రపంచంనీకే ఆదర్శం అనీ అన్నారు.ఈ సందర్భంగా బిషప్ దుర్గం ప్రభాకర్ మాట్లాడుతూ మదర్ థెరీసా (ఆగష్టు 26, 1910 – సెప్టెంబర్ 5, 1997), ఆగ్నీస్ గోక్షా బొజక్షు గా జన్మించిన అల్బేనియా దేశానికి చెందిన రోమన్ కాథలిక్ సన్యాసి. భారతదేశ పౌరసత్వం పొంది మిషనరీస్ ఆఫ్ ఛారిటీని భారతదేశంలోని కోల్కతా (కలకత్తా) లో, 1950 లో స్థాపించింది. 45 సంవత్సరాల పాటు మిషనరీస్ ఆఫ్ ఛారిటీని భారత దేశంలో, ప్రపంచంలోని ఇతర దేశాలలో వ్యాపించేలా మార్గదర్శకత్వం వహిస్తూ, పేదలకు,(కుష్టు) రోగగ్రస్తులకూ, అనాథలకూ, మరణశయ్యపై ఉన్నవారికీ పరిచర్యలు చేసింది.ద్వారా 1970 ల నాటికి మానవతా వాదిగా, పేద ప్రజలు, నిస్సహాయుల అనుకూలురాలిగా అంతర్జాతీయ కీర్తి పొందింది. ఈమె తన మానవ సేవకు గాను 1979లో నోబెల్ శాంతి పురస్కారాన్ని, 1980లో భారతదేశ అత్యున్నత పౌరపురస్కారమైన భారతరత్నను పొందిందనీ.మదర్ థెరీసా మిషనరీస్ అఫ్ ఛారిటీ బాగా విస్తృతమై, ఆమె చనిపోయే నాటికి 123 దేశాలలో 610 సంఘాలను కలిగి, హెచ్ఐవి/ఎయిడ్స్, కుష్టు, క్షయ వ్యాధిగ్రస్తులకు ధర్మశాలలను, గృహాలను, ఆహార కేంద్రాలను, బాలల, కుటుంబ సలహా కార్యక్రమాలను, అనాథ శరణాలయాలను, పాఠశాలలను స్థాపించిందనీ.ఆమె అనేక మంది వ్యక్తులు, ప్రభుత్వాలు, సంస్థలచే ప్రశంసలు పొందిందని,ఆమె మరణానంతరం పోప్ జాన్ పాల్ %××% చే దైవ ఆశీర్వాదం (బీటిఫికేషన్),సేయింట్ మరియు బ్లెస్ద్ థెరెసా ఆఫ్ కలకత్తా బిరుదు పొందిందనీ అన్నారు. ఈ కార్యక్రమంలో సూర్యాపేట పాస్టర్స్ గౌరవ సలహాదారులు రెవ. డా. పి. జాన్ మార్క్, రెవ. బొక్క ఏలీయా రాజు,సూర్యాపేట పట్టణ పాస్టర్స్ పెలోషిఫ్ అధ్యక్షులు రెవ. ఇంజమూరి గాబ్రియేల్, ప్రధాన కార్యదర్శి రెవ. ధరవత్ లాకు నాయాక్,వర్కింగ్ ప్రెసిడెంట్ బ్రదర్ బొజ్జ ప్రశాంత్ కుమార్ ,నియోజకవర్గ అధ్యక్షులు రెవ. డా. జలగం జేమ్స్, పెన్ పహాడ్ పెలోషిప్ అధ్యక్షులు రెవ. డా. దేవతోటి జాన్ ప్రకాష్, నియోజకవర్గం గౌరవ సలహా దారులు రెవ. బొక్క ఏలీయా రాజు, సూర్యాపేట రూరల్ అధ్యక్షులు పాస్టర్ యల్క ప్రభాకర్,రూరల్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఏర్పుల క్రిస్టోఫర్,రెవ. డా. పంది మార్క్,పాస్టర్ కొండేటి లాజర్,బ్రదర్ చెరుకు బాబు రావు,పాస్టర్ ఒగ్గు ప్రవీణ్, పాస్టర్ మొరుగురి రూబెన్, రెంటాల విజయమ్మ,ప్రకాష్ పాల్, జాషువా, గిద్యోన్, క్రిష్టఫర్,రాజు,బచ్చలకూరి ఆనంద్ బాబు, బానోత్ సుధాకర్, యడవెల్లి అబ్రాహాము,పాస్టర్ పాముల సంజీవ, బాణాల సైమన్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ కృష్ణాష్టమి జన్మదిన వేడుకలు

శ్రీకృష్ణ భగవానుడు మానవాళికి మార్గదర్శకుడు
శ్రీ కృష్ణుడు ప్రబోధించిన గీత సారాంశం అన్ని సమస్యలకు పరిష్కారం చూపుతుంది
కృష్ణా, గోపికల వేశాధారణలో అలరించిన అంబేద్కర్ కాలనీ చిన్నారులు
దళిత సంఘం ప్రధాన కార్యదర్శి నాగని ఆంజనేయులు



కుల్కచర్ల,ప్రజా గొంతుక (ఘంటసాల): వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల కేంద్రంలో శ్రీ కృష్ణాష్టమి జన్మదిన వేడుకలను కృష్ణా,గోపికల వేశాధారణలో అంబేద్కర్ కాలనీ చిన్నారులు కాలనీ వాసులను అలరించినారు.ఈ సందర్భంగా దళిత సంఘం ప్రధాన కార్యదర్శి నాగని ఆంజనేయులు మాట్లాడుతూ శ్రీ కృష్ణాష్టమిని పురస్కరించుకొని శ్రీ కృష్ణుని చిత్రపటానికి పూలమాల వేసి చిన్నారులతో ఉట్టి కార్యక్రమం ప్రారంభించడం జరిగిందని అన్నారు.శ్రీకృష్ణ భగవానుడు మానవాళికి మార్గదర్శకుడని ఆయన ప్రబోధించిన గీత సారాంశం అన్ని సమస్యలకు పరిష్కారం చూపుతాయని చెప్పారు.ఈ కార్యక్రమంలో శ్రీ కృష్ణుడి వేషధారణలో చిన్నారులు నాగని శ్రావిత్,శాన్విక,డప్పు తన్వి శ్రీ, బ్లేస్సి,లిల్లీ మరియు గోపికల వేషధారణలో పలువురు ఉన్నారు.

## ఎకనామిక్స్ లెక్చరర్ ను తక్షణమే వీధుల నుండి తొలగించాలి



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/చర్ల మండలం

భద్రాద్రికొత్తగూడెం జిల్లా చర్ల మండలం ఆదివాసీ విద్యార్థినీల పట్ల అసభ్యంగా ప్రవర్తిస్తున్న ఎకనామిక్స్ లెక్చరర్ ను తక్షణమే వీధుల నుండి తొలగించాలి చర్ల జూనియర్ ప్రభుత్వ కళాశాల ఎకనామిక్స్ లెక్చరర్ పై నోడల్ అధికారులు తక్షణమే విచారణ చేపట్టి చట్టపరమైన చర్యలు తీసుకోవాలి అని రాష్ట్ర గోండ్వానా సంక్షేమ పరిషత్ పాయం సత్యనారాయణ మానవ హక్కుల సంఘం జిల్లా అధ్యక్షులు ముత్తవరపు జానకిరామ్ లీగల్ అడ్వైజర్ పర్షిక సోమరాజు డిమాండ్ చేశారు.భద్రాచలం ఐటీడీఏ ఆవరణలో మానవహక్కుల సంఘము జిల్లా అధ్యక్షతన జరిగిన సమావేశంలో రాష్ట్ర గోండ్వాన సంక్షేమ పరిషత్ అధ్యక్షులు పాయం సత్యనారాయణ మాట్లాడుతూ చర్ల ప్రభుత్వ జూనియర్ కళాశాల ఇంటర్ చదువుతున్న మహిళ విద్యార్థినిల పట్ల ఎకనామిక్స్ లెక్చరర్ వెంకన్న అసభ్యంగా ప్రవర్తిస్తున్నారని పిల్లల పట్ల బూతులు మాట్లాడుతున్నారని పిల్లలను మానసికంగా హింసిస్తున్నారని పిల్లల పైన చేతులు వేస్తున్నారని విద్యార్థినులు ఆరోపించారు అని ఆదివాసి మహిళా విద్యార్థినిల పట్ల లెక్చరర్ అసబ్య ప్రవర్తన తీరును తీవ్రంగా ఖండిస్తున్నాం తక్షణమే నోడల్ అధికారులు సంబంధిత అధికారులు ఈ విషయం పైన కళాశాలకు వెళ్లి చదువుతున్న ప్రథమ ద్వితీయ విద్యార్థినిలను విచారణ చేపట్టి వారి నుండి విషయాలు సేకరించి తక్షణమే ఆ యొక్క లెక్చరర్ పైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు లేనియెడల భద్రాచలం ఐటీడీఏ ఎదుట ఆదివాసీల మహిళ విద్యార్థినీలతో ధర్నా చేసి న్యాయపోరాటం చేస్తావని ఈ సందర్భంగా తెలియజేశారు.ఈ కార్యక్రమంలో జూనియర్ అడ్వకేట్ కోర్స నరేష్,కాక సురేష్ పాల్గొన్నారు.

## అమీరిశెట్టి రాజును శాలువాతో సత్కరించిన ఆదిలాబాద్ శాసనసభ్యులు: పాయల్ శంకర్

ప్రజా గొంతుక న్యూస్ / మంచిర్యాల నియోజకవర్గం / మంచిర్యాల్ టౌన్:



భారతీయ జనతా యువమోర్చా పూర్వ మంచిర్యాల పట్టణ అధ్యక్షులుగా విజయవంతంగా పనిచేసి అనేక సందర్భంలో పార్టీ పిలుపు మేరకు ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాల పట్ల పోరాటం చేసి చురుకుగా పార్టీ అభివృద్ధికి పాటుపడిన నేపథ్యంలో బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శిగా పార్టీ అవకాశం కల్పించినందుకు విజయవంతంగా బాధ్యతలు నిర్వర్తించిన నేపథ్యంలో మరొకసారి తెలంగాణ రాష్ట్ర బీజేవైఎం కార్యవర్గ సభ్యులుగా ఎన్నికైనందుకు మంచిర్యాలలో సోమవారం ఆదిలాబాద్ శాసనసభ్యులు మరియు శాసనసభ ఉప పక్ష నేత పాయల్ శంకర్ అభినందనలు తెలియజేస్తూ శాలువాతో సత్కరించడం జరిగింది.

## కెవిఎం పాఠశాలలో ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు

కెవిఎం విద్యాసంస్థల చైర్మన్ కరణం ప్రహ్లాద్ రావు



కుల్కచర్ల,ప్రజా గొంతుక (ఘంటసాల): వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల కేంద్రంలోని కరణం వెంకట్రావు మెమోరియల్ ఉన్నత పాఠశాలలో ప్రిన్సిపల్ సాయికుమార్ ఆధ్వర్యంలో శ్రీకృష్ణుని జన్మదినాన్ని పురస్కరించుకొని ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు నిర్వహించినారు.చిన్నారి విద్యార్థులు శ్రీకృష్ణుడు,గోపికల వేషధారణలో అందరినీ అలరించారు.ఈ వేడుకలకు ముఖ్య అతిథులుగా కెవిఎం విద్యాసంస్థల చైర్మన్ కరణం ప్రహ్లాద్ రావు పాల్గొన్నారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ చిన్ని కృష్ణుడు, గోపికల వేషాధరణలో విద్యార్థులు ఉట్టి కొడుతూ నృత్యాలు చేయడము అభినందనీయమని అన్నారు.శ్రీకృష్ణ భగవానుడు మానవాళికి మార్గదర్శకుడని అన్నారు.ఆయన ప్రబోధించిన గీతా సారాంశం అన్ని సమస్యలకు పరిష్కారం అవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల అధ్యాపక బృందం,ఓబీసీ మోర్చా మండల అధ్యక్షులు గుడల వెంకటేష్,పాఠశాల విద్యార్థులు, తదితరులు ఉన్నారు.

## సూపర్ బజార్ సెంటర్లో ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/చర్ల మండలం



శ్రీ కృష్ణజన్మా ష్టమిని పురస్కరించుకుని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం సూపర్ బజార్ సెంటర్లో శ్రీ కృష్ణాష్టమి ఉట్టుకొట్టే కార్యక్రమం వందల మంది భక్తుల సమక్షంలో యాదవ సంఘం ఆధ్వర్యంలో ఎంతో వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమంలోభక్తులకు స్వామివారి ప్రసాదాన్ని శివ్వారపు వీరభోగా చారి ఈశ్వరమ్మ దంపతులు అందజేశారు..

## లింగం ధన 9 రేకుల గ్రామంలో ఘనంగా పోతురాజు బోనాలు

పోతురాజుకు తొలి బోనము సమర్పించిన రాజమోని కుటుంబం
ప్రజా గొంతుక /జులై 26/రంగా రెడ్డి జిల్లా బ్యూరో

కేశంపేట మండల పరిధిలో తొమ్మిది రేకుల, లింగం ధన తదితర గ్రామాలలో అంగరంగ వైభవంగా పోచమ్మ తల్లికి బోనాలు సోమవారం ఘనంగా నిర్వహించారు. సాంస్కృతి సాంప్రదాయాలను అనుసరిస్తూ ప్రకృతి దైవాన్ని భావించి గ్రామములో ప్రజలంతా బోనాలు,అమ్మవారికి సమర్పించారు. ఈ కార్యక్రమంలో రాజమోని కుటుంబం, తొలి బోనం పోతురాజుకు భోజనం చేసి నైవేద్యం సమర్పించి,లో పోషమ్మ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారికి ఒడి బియ్యం పోసి. మహిళలు బోనాలు నెత్తినెత్తుకొని గ్రామంలోని ప్రధాన వీధులలో డప్పు వాయిద్యాల మధ్య ఊరేగించారు. గ్రామ దేవతలకు బోనాలు నైవేద సమర్పించి మొక్కలు చెల్లించుకున్నారు. మహిళలు అందంగా అలంకరించిన బోనాలను పోచమ్మ ఆలయాల చుట్టూ ఊరేగించారు. బోనాల ఉత్సవాల్లో ఊరేగింపు కార్యక్రమాన్ని తిలకించారు, ఈ కార్యక్రమంలో సింగల్ విండో డైరెక్టర్ రాజమోని మధుసూదన్ గౌడ్,తదితరులు పాల్గొన్నారు.



## సూరారం నాలెడ్జ్ ఐకాన్ పాఠశాలలో కృష్ణాష్టమి వేడుకలు

ప్రజా గొంతుక కుత్బుల్లాపూర్



కుత్బుల్లాపూర్ నియోజకవర్గం సూరారం కాలనీలోని నాలెడ్జ్ ఐకాన్ పాఠశాల లో కృష్ణాష్టమి వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు.చిన్ని కృష్ణుల వేషంలో గోపికల వేషంలో చిన్నారులు సందడి చేశారు.బుడిబుడి అడుగులతో కోలాటాలతో ఆటపాటలతో చిన్నారులు నృత్యాలు సాంస్కృతిక కార్యక్రమాలు, ఉట్టి కొట్టే కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థినీ విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు చూపరులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో సూరారం ఎస్ ఐ వెంకటేశం పాల్గొని విద్యార్థులను అభినందించారు.ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా సాంస్కృతి కార్యక్రమాలు నిర్వహించినట్లు పాఠశాల కరస్పాండెంట్ ఎం వై రాజేష్ కుమార్ తెలిపారు.సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొన్న విద్యార్థినీ విద్యార్థులను పాఠశాల ప్రిన్సిఫల్ ఎం అరుణ ఉపాధ్యాయులు అభినందించారు.

## గురుదేవ్ విద్యాలయంలో కృష్ణాష్టమి వేడుకలు

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/చర్ల మండలం



శ్రీ కృష్ణజన్మా ష్టమిని పురస్కరించుకుని గురుదేవ్ విద్యాలయం నందు ముందుగా శ్రీ కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించబడినది. ఈ కార్యక్రమంలో ఎల్.కే.జీ ,యూ.కే.జీ,1వ. 2 వ తరగతి విద్యార్థులు శ్రీ కృష్ణుడు మరియు గోపిక వేషధారణలో వచ్చి అందరినీ అలరించారు. ఈ వేడుకలలో విద్యార్థులతో పాటు కొందరు తల్లిదండ్రులు కూడా పాఠశాలకు వచ్చి ఈ వేడుకలను తిలకించారు. ఈ వేడుకలను ఘనంగా నిర్వహించిన ఎల్.కే.జీ ,యూ.కే.జీ,1వ. 2 వ తరగతి ఉపాధ్యాయులను ప్రధానచార్యులు హెచ్.జి.వి.ప్రసాద్ మరియు అకడమిక్ – కో – ఆర్డినేటర్స్ ఎం.వి.సుబ్రమణ్యం,జి.శ్రీనివాస్ అభినందించారు. ప్రతీ పండుగ యొక్క విధివిధానం ,దాని ఆవశ్యకతను విద్యార్థులకు తెలియజేయడమే ఈ కార్యక్రమం యొక్క ఉద్దేశం అని తెలియజేశారు.

## అదుపు తప్పి ఆర్. టీ. సి. బస్సు-చెట్టును ఢీ కొట్టింది



సంఘటన స్థలాన్ని పరిశీలించిన. ఎల్లారెడ్డి ఎమ్మెల్యే.
కామారెడ్డి /ఎల్లారెడ్డి. ప్రజాగొంతుక. ప్రతినిధి ఆగస్టు. 26.24.

కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి మండల పరిధిలో కామారెడ్డి ఎల్లారెడ్డి ప్రధానరహదారిపై హాజీపూర్ తండా మూలమాలుపు దగ్గర ఆర్టీసీ బస్సు చెట్టును ఢీకొన్న విషయం తెలుసుకొన్న ఎమ్మెల్యే మదన్ మోహన్ హుటాహుటిన ప్రమాద స్థలానికి చేరుకొని ఎమ్మెల్యే సొంత ట్రస్ట్ అంబులెన్సు లో క్షతగాత్రులను ఆసుపత్రికి పంపించారు. వైద్యులతో మాట్లాడి క్షతగాత్రులకు అవసరమైన వైద్య పరీక్షలు నిర్వహించామని సిబ్బంది కి ఆదేశాలు జారీ చేశారు. సంబంధిత ఆర్ అండ్. బి.అధికారికి ఫోన్లో మాట్లాడి రోడ్డు కి అడ్డుగా వున్న చెట్టు కొమ్మలను తొలగించాలని ఆదేశించారు.

## హర్యాన గవర్నర్ దత్తాత్రేయను కలిసిన పరిగి అసెంబ్లీ ఇంచార్జ్,మారుతి కిరణ్



కుల్కచర్ల,ప్రజా గొంతుక (ఘంటసాల): వికారాబాద్ జిల్లా పరిగి బీజేపీ అసెంబ్లీ ఇంచార్జ్ మారుతి కిరణ్ బూనేటి హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయని చండీగఢ్ రాజ్ భవన్ నందు మర్యాదపూర్వకంగా కలిసిన శు భాకాంక్షలు తెలిపారు. ఈకార్యక్రమంలో కొండపల్లి శ్రీధర్ రెడ్డి, బీజేపీ ఉమ్మడి ఖమ్మం జిల్లా మాజీ అధ్యక్షులు, బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి ఉన్నారు.

# చిన్నారుల శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు..



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :- కృష్ణాష్టమి సందర్భంగా పట్టణంలో ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు జరుపుకున్నారు. చిన్నారులు కృష్ణుడు, రాధా, సత్యభామ వేషధారణ ప్రజలను ఎంతో ఆకట్టుకుంది. అంగన్వాడి స్కూల్ పిల్లలతో అనేక కార్యక్రమాలు నిర్వహింస్తున్నామన్నారు. అందులో భాగంగానే ఇప్పుడు కృష్ణాష్టమి వేడుకలు నిర్వహించామన్నారు. పిల్లలతో కృష్ణాష్టమి పండుగ ఈ విధంగా జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందని, ఇలాంటి వేడుకలు మరెన్నో చేస్తామని ఆమె అన్నారు.

# గుడ్షేపర్డ్ స్కూల్ లో కృష్ణాష్టమి వేడుకలు

కుత్బుల్లాపూర్ ప్రజా గొంతుక



కుత్బుల్లాపూర్ నియోజకవర్గం ఐడిపిఎల్ ఇందిరా గాంధీ నగర్ లో ఉన్న గుడ్ శపర్డ్ స్కూల్ లో జరిగిన కృష్ణాష్టమి వేడుకల్లో చిన్నారులు రాధ-కృష్ణుడి ల వేషాదారణలతో అలరించారు. ఈ సందర్బంగా రంగారెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని ఐడిపిఎల్ ఇందిరాగాంధీ నగర్ లో నీరుడి శివ-అనూష దంపతుల కుమార్తె హర్షిని రాధ వేషంతో సందడి చేసింది. చిన్నారి వేషదారణ చూసి స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.

## అంగన్వాడి సెంటర్లో ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు



ప్రజా గొంతుక ప్రతినిధి/ డిండి :

కృష్ణాష్టమి వేడుకల సందర్భంగా డిండి మండల కేంద్రంలో ఒకటవ అంగన్వాడి సెంటర్లో కృష్ణాష్టమి వేడుకలను అంగన్వాడి టీచర్ బలుముల చంద్రకళ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అంగన్వాడి సెంటర్లో స్కూల్ విద్యార్థులతో అనేక కార్యక్రమాలు నిర్వహించడం ఎంతో సంతోషకరమని ఆమె అన్నారు. అదేవిధంగా కృష్ణాష్టమి వేడుకలను విద్యార్థులతో వివిధ వేషధారణతో పండుగ లాగా ఈ విధంగా జరుపుకోవడం చాలా సంతోషమని ఇలాంటి వేడుకలు మరెన్నో జరుపుకుంటామని అన్నారు రాష్ట్ర ప్రభుత్వము అంగన్వాడి స్కూల్ లకు ప్రత్యేక నిధులు కేటాయించాలని అలాగే ఇంకా ముందు ముందు ఎన్నో కార్యక్రమాలు చేస్తామని అన్నారు ఒకటో అంగన్వాడి సెంటర్ నందు ప్రహరీ గోడ నిర్మించాలని రాష్ట్ర ప్రభుత్వాని అధికారులను ఆమె కోరారు అలాగే అంగన్వాడి స్కూల్ టీచర్లకు వర్కర్లకు జీతాలు పెంచే విధంగా రాష్ట్ర ప్రభుత్వము చొరవ తీసుకోవాలని ప్రభుత్వాన్ని అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో వర్కర్ నాగమణి, రజిత, పుష్పలత, విద్యార్థుల తల్లిదండ్రులు విద్యార్థులు పాల్గొన్నారు.

# గుండ్లపల్లి గ్రామంలో శ్రీకృష్ణష్టమి వేడుకలు.

శ్రీకృష్ణ పరమాత్ముడు మానవుల సమస్యల పరిష్కారానికి భగవద్గీత బోధన.
శ్రీ కృష్ణ, వేషధారణలతో చిన్నారుల ముస్తాబు.
శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, ఆగస్టు 26 :



మెదక్ జిల్లా. శివంపేట మండలం పరిధిలోని గుండ్లపల్లి గ్రామంలో కృష్ణాష్టమి జన్మదిన వేడుకల సందర్భంగా శ్రీకృష్ణుని విగ్రహ ప్రతిమతో ఊరు వాడ వాడల, చిన్నారులు శ్రీకృష్ణ గోపికల వేషధారణలతో, కోలాటాలతో, భక్తి గేయాలతో అంగరంగ వైభవంగా ఊరేగింపు కార్యక్రమాన్ని గుండ్లపల్లి గ్రామ పెద్దల సమక్షంలో వైభవోపేతంగా నిర్వహించడం జరిగింది. శ్రీ కృష్ణాష్టమి పురస్కరించుకొని విగ్రహ ప్రతిమకు పూలదండలతో, ప్రత్యేక అలంకరణలతో, పూజా కార్యక్రమాలను నిర్వహించడం జరిగింది. దుష్ట శిక్షణ, శిష్ట రక్షణ ఈ భూమి మీద అవతార పురుషుడు శ్రీకృష్ణ పరమాత్ముడు హిందువుల ఆరాధ్య దైవం శ్రీకృష్ణుడు, ఒక్కొక్క యుగంలో ఒక్కొక్క అవతారంతో ధర్మాన్ని కాపాడడానికి వెలసినటువంటి దేవుడు అని వేద పండితులు శాస్త్రాల ప్రకారం చెబుతూ ఉంటారు. ఈ ఊరేగింపు కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ శ్రీనివాస్ యాదవ్, గోరే వెంకట్ రెడ్డి, చిట్టబోయిన మహేందర్, పెంచెర్ల నరసింహులు, ఎల్కంటి వినోద్, బోల్ల సదానంద్,గడ్డం లక్ష్మీనారాయణ, శివకుమార్ గౌడ్, తిరుపతి రెడ్డి, దత్తు, మస్కూరి సత్యనారాయణ,గ్రామపెద్దలు, యువకులు, గ్రామ ప్రజలు, పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయడం జరిగింది.

## ఎస్ఎల్వీఎస్ ఒకేషనల్ జూనియర్ కళాశాలలో ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు

ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట: మన సంస్కృతి, సంప్రదాయాలపై విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలని జిల్లా కేంద్రంలోని శ్రీ లక్ష్మీ వెంకట సాయి ఓకేషనల్ జూనియర్ కళాశాల చైర్మన్ కారింగుల విజయలక్ష్మీ, కరస్పాండెంట్ కారింగుల బాల గౌడ్ అన్నారు.సోమవారం శ్రీ కృష్ణాష్టమి పర్వదినాన్ని పురస్కరించుకొని ఆ కళాశాలలో వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ వేడుకలలో భాగంగా విద్యార్థులు శ్రీకృష్ణుడు, రాధ, గోపిక వేషధారణతో ఆకట్టుకున్నారు.ఉట్టి కొట్టే కార్యక్రమాన్ని ఉత్సాహంగా నిర్వహించారు.అనంతరం విద్యార్థులు పండుగ ప్రత్యేకతను తెలుపుతూ నృత్య గానాలతో ఆనందంతో జరుపుకున్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మన సంస్కృతి, సంప్రదాయాలపై విద్యార్థులకు అవగాహన కల్పించేందుకు ఇలాంటి కార్యక్రమాలు దోహదపడతాయని అన్నారు.ప్రతి విద్యార్థిపై శ్రీకృష్ణుని ఆశీస్సులు ఉండాలని, ప్రతి పనిలో తోడుగా నిలిచి విజయం సాధించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ స్వాతి రెడ్డి, అధ్యాపకులు రవి, ప్రభాకర్, నరేష్, వీరన్న, ఆనంద్, ఉదయ్, సీతారాం, వెంకటేశ్వర్లు, ప్రవీణ్, మహేష్, సతీష్, కాశయ్య,నవీన్, గురుస్వామి, సరస్వతి, పద్మ, అనూష, పూర్ణిమ, జ్యోతి, దీపిక,నిర్మల, శ్రావణి, విద్యార్థులు పాల్గొన్నారు.



## రైతు రుణమాఫీ కోసం పార్టీలకతీతంగా అధికారులకు సహకరిద్దాం.

రామారెడ్డి మండల తాజా మాజీ జడ్పీటీసీ. పిలుపు.
కామారెడ్డి జిల్లా పరిషత్ మాజీ ఫ్లోర్ లీడర్ నా రెడ్డి మోహన్ రెడ్డి
ప్రజాగొంతుక. రామారెడ్డి ప్రతినిధి. ఆగస్టు. 26.24.



అర్హులై, సాంకేతిక కారణాల వల్ల రైతు రుణమాఫీ కానీ రైతుల కోసం రేపటి నుండి అనగా మంగళవారం నుండి గ్రామాలలోకి వ్యవసాయాధికారులు క్షేత్రస్థాయిలో వివరణలు సేకరించడం ఉన్నందున, అర్హులైన రైతు రుణమాఫీ కోసం, ప్రతి రైతు లబ్ధి పొందే విధంగా, పార్టీలకతీతంగా అధికారులకు సహకరించి, ప్రతి రైతుకు న్యాయం జరిగేలా కృషి చేద్దాం.ముఖ్యంగా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అధికారులకు దగ్గర ఉండి సహకరించవలసినదిగా మనపై ఉంది. ప్రభుత్వంపై దుమ్మెత్తి పోస్తున్న ప్రతిపక్షాల కుట్రలను తిప్పి కొట్ట వలసిన అవసరం ఉంది.

## ఎల్లారెడ్డి పట్టణంలో నిర్మిస్తున్న డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను పరిశీలించిన స్థానిక ఎమ్మెల్యే మదన్ మోహన్



ప్రజాగొంతుక. ప్రతినిధి. కామారెడ్డి /ఎల్లారెడ్డి.

కామారెడ్డి జిల్లా
ఎల్లారెడ్డి నియోజకవర్గం: ఎల్లారెడ్డి మండల కేంద్రంలో నిర్మిస్తున్న 300 డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను పరిశీలించిన స్థానిక ఎమ్మెల్యే.మదన్ మోహన్ . సంబంధిత కాంట్రాక్టర్లతో మాట్లాడి జరుగుతున్న పనుల గురించి అడిగి తెలుసుకున్నారు. త్వరలో కరెంట్, డ్రైనేజీ మరియు ఇతర మౌళికసాదుపాయల పనులను వెంటనే పూర్తీ చేయాలని ఆదేశించారు. ఇండ్లను పూర్తిచేయడానికి మరో సుమారు 40 లక్షల నిధులు కావాలని అధికారులు కోరగా స్పెషల్ డెవలప్మెంట్ ఫండ్స్ ఈరోజు సాయంత్రం వరకు జిల్లా కలెక్టర్ తో మాట్లాడి నిధులు మంజూరు చేపీయడం జరుగుతుంది అని అన్నారు. ఈ సందర్భంగా మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పంపిణీ కార్యక్రమంలో ఎటువంటి అవకతవకలు జరగకుండా నిజమైన లబ్దిదారులకు 300 కుటుంబాలకు డబుల్ బెడ్రూమ్ ఇండ్లను మరో 15-20 రోజులలో అందజేస్తాం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మదన్ మోహన్. ఏఈ, డిఈ, మున్సిపల్ అధికారులు, సంబధిత కాంట్రాక్టర్లు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## మున్నూరుకాపు ముద్దుబిడ్డ ప్రభుత్వ విప్ శ్రీ ఆది శీనన్న మున్నూరుకాపు సంఘం మరియు మున్నూరుకాపు యువత రాష్ట్ర కమిటీ సమావేశం



ప్రజాగొంతుక డెస్క్. ఆగస్టు. 26.24.

మున్నూరుకాపు ముద్దుబిడ్డ వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ శ్రీ ఆది శ్రీను వేములవాడలోని వారి నివాసంలో మున్నూరుకాపు యువత రాష్ట్ర అధ్యక్షులు బండి సంజీవ్ మున్నూరుకాపు సంఘం రాష్ట్ర అధ్యక్షులు వనమాల ప్రవీణ్ కుమార్ , మున్నూరుకాపు సంఘం రాష్ట్ర కన్వీనర్ చింతపండు మహేందర్ ఆధ్వర్యంలో ఆధ్వర్యంలో కీలక సమావేశాన్ని నిర్వహించడం జరిగింది. ఈ ఈ సమావేశంలో ప్రధానంగా మున్నూరు కాపు కార్పొరేషన్ బడ్జెట్ కార్పొరేషన్ విధి విధానాలు కార్పొరేషన్ చైర్మన్ కార్పొరేషన్ మెంబర్లు విషయం పైన అది శ్రీను ప్రధానంగా చర్చించడం జరిగింది, అన్ని విషయాల్ని సావధానంగా విన్న అది శ్రీను తప్పకుండా మీరు చెప్పిన అన్ని విషయాల్ని పరిగణలోకి తీసుకొని మీ యొక్క డిమాండ్ ని నెరవేర్చడానికి నా ప్రయత్నం నేను చేస్తాను అని వారు తెలియజేయడం జరిగింది. ఒకవేళ అది శ్రీను అన్న గారి నుండి వారం 10 రోజుల్లో మున్నూరుకాపు కార్పొరేషన్ బడ్జెట్ మరియు విధివిధానాలపై స్పష్టత రాకపోతే సెప్టెంబర్ 5వ తేదీ నాడు కార్యవర్గ సమావేశం పెట్టుకొని మరో దపా ఉద్యమానికి శ్రీకారం చుడతామని కుల బాంధవుడు తెలియజేస్తున్నాం. ఈ కార్యక్రమంలో మున్నూరుకాపు యువత రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ యదా క్రాంతి, సంఘం రాష్ట్ర కార్యదర్శి ఇమిడిశెట్టి మోహన్, సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు పెరుక గంగా రాజు గారు, మున్నూరుకాపు సంఘం సోషల్ మీడియా రాష్ట్ర ఇంఛార్జి ఎర్రం సంజీవ్ యువత సికింద్రాబాద్ నియోజకవర్గ ఇంఛార్జి మామిడి బాలకృష్ణ. మున్నూరుకాపు సంఘం మల్యాల మండల అధ్యక్షుడు మామిడి రాజశేఖర్. గంగాధర్ మండల అధ్యక్షులు అనిల్ గారు. గంగాధర మండల కార్యవర్గ సభ్యులు. కరీంనగర్ జిల్లా సంఘం నాయకులు ప్రశాంత్ పాల్గొన్నారు

# పెన్ పహాడ్ మండల పాస్టర్స్ ఫెలోషిప్ నూతన కమిటీ ఎన్నిక

నూతన అధ్యక్షుడుగా గంటిపంగు . ఇమ్మానుయేల్
ప్రజా గొంతుక న్యూస్, పెన్ పహాడ్, :



మండల పాస్టర్స్ ఫెలోషిప్ నూతన కమిటీ ఎన్నికను సూర్యాపేట నియోజకవర్గం పాస్టర్స్ ఫెలోషిప్ అధ్యక్షులు జలగం డేవిడ్ రాజు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో సూర్యాపేట జిల్లా పాస్టర్స్ ఫెలోషిప్ అధ్యక్షులు మీసాల గోవర్ధన్ సోమవారం ఏకగ్రీవంగా ఎన్నిక చేశారు. మండల పరిధిలోని అనంతరం గ్రామంలో గల క్రీస్తు ప్రేమ మందిరంలో పెన్ పహాడ్ మండల పాస్టర్స్ ఫెలోషిప్ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సూర్యాపేట జిల్లా అధ్యక్షులు మీసాల గోవర్ధన్ మాట్లాడుతూ మండలంలోని ప్రతి గ్రామంలో క్రైస్తవుల సమాధులకు స్థలాలు, మండల కేంద్రంలో క్రిస్టియన్ భవన్ నిర్మాణం, క్రిస్టియన్ మైనార్టీలకు సంబంధించిన లోన్లు తదితరాంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టి క్రైస్తవులకు న్యాయం జరిగే వరకూ పోరాడుతామని తెలిపారు లినూతన మండల అధ్యక్షులు ప్రధాన కార్యదర్శి గంటె పంగు ఇమాన్యుల్ గుగులోతు రవి నాయక్ మాట్లాడుతూ తమను నమ్మి మండలంలో రెండున్నర సంవత్సరాలు పాస్టర్ల కొరకు సంఘాల కోసం క్రైస్తవుల కోసం నియోజకవర్గ జిల్లా కమిటీకి అనుసంధానంగా పనిచేస్తామని వారన్నారు పదవులు అప్పగించిన జిల్లా, నియోజకవర్గ, మండల నాయకత్వానికి, క్రైస్తవ పాస్టర్లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. నూతనంగా ఎన్నికైన మండల పాస్టర్స్ ఫెలోషిప్ గౌరవ అధ్యక్షులుగా ఎన్. జీవరత్నం, డి. గోపాల్ నాయక్, చీఫ్ అడ్వైజర్ గా పేరాల రాజరత్నం, గౌరవ సలహాదారులు జె జె సామ్యూల్ సన్, డి. బోయాజ్ నాయక్, ఎల్. లాజర్, వర్కింగ్ అధ్యక్షులు గంటె పగు ఇమాన్యుల్ వర్కింగ్ ప్రెసిడెంట్ బి. శ్యామ్ దయాకర్, ఉపాధ్యక్షులు కిన్నెర ఇమ్మానుయేలు, సహాయ కార్యదర్శి డి. రవీందర్ నాయక్. కోశాధికారి ఎం. ఏసురత్నం, మండల మీడియా కన్వీనర్ గా మామిడి ఎలీషారాజు, ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా పి. వీరేష్, ఎల్. సైదా నాయక్ మీడియా కో కన్వీనర్ ఇర్మియ లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో జిల్లా పాస్టర్స్ ఫెలోషిప్ ఉపాధ్యక్షులు ఆర్. ప్రకాష్, జిల్లా ప్రధాన కార్యదర్శి కె. సైమన్, జిల్లా కోశాధికారి పి. సామ్యూల్ కిరణ్, జిల్లా మీడియా కన్వీనర్ జె.జె. సామ్యూల్ సన్, నియోజకవర్గ పాస్టర్స్ ఫెలోషిప్ అధ్యక్షులు జె. డేవిడ్ రాజు, మండల మాజీ అధ్యక్షులు పేరాల రాజరత్నం నియోజకవర్గ పాస్టర్స్ ఫెలోషిప్ వర్కింగ్ ప్రెసిడెంట్ కోకా ఏసురత్నం, సూర్యాపేట రూరల్ అధ్యక్షులు జి. సొలొమోను రాజు, చివ్వెంల మండల పాస్టర్స్ ఫెలోషిప్ అధ్యక్షులు సాల్మన్ లింగా నాయక్, ఆత్మకూర్ మండల పాస్టర్స్ ఫెలోషిప్ అధ్యక్షులు కోట శాంసన్, సూర్యాపేట పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ కె. ఎజ్రా, మండల పాస్టర్లు తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీ కేంద్రంలో కృష్ణాష్టమి వేడుకలు



కృష్ణా, గోపికల వేశాధారణలో అలరించిన కుసుమ సముద్రం అంగన్వాడీ చిన్నారులు

కుల్కచర్ల,ప్రజా గొంతుక (ఘంటసాల): వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండలం కుసుమ సముద్రం గ్రామంలోని అంగన్వాడీ కేంద్రంలో శ్రీ కృష్ణాష్టమి జన్మదిన వేడుకలను కృష్ణా,గోపికల వేశాధారణలో చిన్నారులు అలరించినారు.ఈ సందర్భంగా అంగన్వాడీ ఉపాధ్యాయురాలు మాట్లాడుతూ శ్రీ కృష్ణాష్టమిని పురస్కరించుకొని శ్రీ కృష్ణుని చిత్రపటానికి పూలమాల వేసి చిన్నారులతో ఉట్టి కార్యక్రమం ప్రారంభించడం జరిగిందని అన్నారు.శ్రీకృష్ణ భగవానుడు మానవాళికి మార్గదర్శకుడని ఆయన ప్రబోధించిన గీత సారాంశం అన్ని సమస్యలకు పరిష్కారం చూపుతాయని చెప్పారు.ఈ కార్యక్రమంలో శ్రీ కృష్ణుడు,గోపికల వేషధారణలో చిన్నారులు,పలువురు తల్లిదండ్రులు ఉన్నారు.

# ప్రజా గొంతుకై ప్రజల సమస్యల కోసం పోరాడిన నాయకుడు విఠల్ రెడ్డి.

నర్సాపూర్ మాజీ ఎమ్మెల్యే స్వర్గీయ శ్రీ చిలుముల విఠల్ రెడ్డి 112 వ జయంతి. ఘన నివాళులర్పించిన మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు.
ప్రముఖ సంఘ సేవకులు, జాతీయ సేవా రత్న అవార్డు గ్రహీత బండారి గంగాధర్.
శివంపేట.ప్రజా గొంతుక న్యూస్, ఆగస్టు 26 :



మెదక్ జిల్లా. నర్సాపూర్ నియోజకవర్గ సిపిఐ పార్టీ అభ్యర్థిగా ఐదు పర్యాయాలు విజయకేతనం ఎగరవేసిన స్వర్గీయ చిలుముల విఠల్ రెడ్డి జయంతి సందర్భంగా ఘన నివాళులర్పించిన మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ప్రముఖ సంఘ సేవకులు,జాతీయ సేవారత్న అవార్డు గ్రహీత, బండారి గంగాధర్. నర్సాపూర్ నియోజకవర్గానికి ఎమ్మెల్యేగా విఠల్ రెడ్డి చేసినటువంటి సేవలు వెలకట్టలేనివి చిరస్మరణీయమని బండారి గంగాధర్ అన్నారు. కామ్రేడ్ ఎర్ర సూర్యునిగా నమ్ముకున్న ప్రజల కోసం ప్రాణ సమానులైన కార్యకర్తల కోసం ఎలాంటి స్వప్రయోజనాలకు లొంగకుండా, ఇంతటివారి పైన నైనా పోరాడుతానని ఎన్ని కష్టాలైనా అధిగమించి పేద ప్రజల ఆశే సాధన కోసం నిర్విరామంగా శ్రమించిన నాయకుడిగా, ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన నాయకుడు, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి,నిజాయితీకి నిలువెత్తు నిదర్శనం, ప్రజల పక్షపాతి, మాట ఇస్తే తప్పని నైజం విఠల్ రెడ్డి. తాను నర్సాపూర్ నియోజకవర్గ అభివృద్ధికి చేసినటువంటి సేవలను, సామాజిక కార్యక్రమాలను,విఠల్ రెడ్డి 112 వ జయంతి సందర్భంగా గుర్తు చేసుకున్న బండారి గంగాధర్, అభిమానులు, శ్రేయోభిలాషులు.

# తేగడ గ్రామంలో ఘనంగా శ్రీ కృష్ణాష్టమి వేడుకలు

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం తెగడ గ్రామంలో ప్రతి ఏటా హిందూ సాంప్రదాయం ప్రకారం, ప్రతి ఏడాది శ్రావణ మాసంలో క్రిష్ణ పక్షంలో వచ్చే అష్టమి తిథి నాడు శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకలను జరుపుకుంటారు.ఈ పవిత్రమైన రోజున ప్రపంచ వ్యాప్తంగా జన్మాష్టమి లేదా గోకులాష్టమి వేడుకలను ఎంతో ఉత్సాహంగా జరుపుకుంటారు. ఈ సందర్భంగా శ్రీ కృష్ణాష్టమి ప్రాముఖ్యత, కన్నయ్య లీలల కృష్ణాష్టమి నాడు భక్తులు పగలంతా ఉపవాసం ఉండి,సాయం కాలం శ్రీ కృష్ణుని పూజిస్తారు. శ్రావణ మాసంలో లభించే పళ్ళు,శొంఠి, బెల్లం కలిపిన వెన్న, పెరుగు,మీగడ స్వామికి నైవేద్యం పెడతారు. ఊయలలు కట్టి అందులో శ్రీకృష్ణ విగ్రహాల్ని పడుకోబెట్టి ఊపుతూ రకరకాల పాటలు,కీర్తనలు పాడతారు. వీధుల్లో ఎత్తుగా ఉట్లు కట్టి పోటీపడి వాటిని కొడతారు.అందుకే ఈ పండుగని 'ఉట్ల పండుగ' లేదా 'ఉట్ల తిరునాళ్ళు' అని పిలుస్తారు. ఉట్టు కొట్టిన మొదట వ్యక్తి లంకపల్లి సాయి రెండు ఉట్టుకొ ట్టిన వ్యక్తి కా%శీ%ద్రపు సాయి తేజ రెడ్డి రెండవ బహుమతి మూడవ ఉట్టు కొట్టిన వ్యక్తి ప్రణవ్ సాయి రెడ్డి మూడో బహుమతి కైవసం చేసుకున్నారుఈ కార్యక్రమంలో గ్రామస్తులు పెద్దలు పిల్లలు పాల్గొన్నారు.

# కన్నుల పండువగా శ్రీ కృష్ణాష్టమి వేడుకలు...

ప్రజాగొంతుక /కేసముద్రం/ ఆగస్టు/ 26



యాదవ సంఘం కేసముద్రం మండల అధ్యక్షులు అల్లం వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో సోమవారం కేసముద్రం స్టేషన్ లో శ్రీకృష్ణాష్టమి వేడుకలు కన్నుల పండువగా, అంగరంగ వైభవంగా నిర్వహించారు. తొలుత యాదవ కులస్తులు కుటుంబ సమేతంగా స్థానిక అభయాంజనేయ స్వామి దేవాలయానికి చేరుకొని శ్రీకృష్ణునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వాహనంపై శ్రీకృష్ణ భగవానుడిని గ్రామంలో ఊరేగింపు నిర్వహించగా మహిళలు మంగళ హారతులతో స్వాగతం పలికారు.దీంతోపాటు సాయంత్రం కూడలిలో అశేషంగా హాజరైన ప్రజల మధ్య ఉట్లు కొట్టుట, జారుడు స్తంభం కార్యక్రమాలు నిర్వహించగా చూపరులను అలరించాయి. ఈ సందర్భంగా యాదవ సంఘం కేసముద్రం మండల అధ్యక్షులు అల్లం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ..శ్రీకృష్ణుడు లోకానికి గురువు అని, గీతను బోధించి లోకంలో ఉండే ప్రతి ఒక్కరికి దారి చూపాడని తెలిపారు. కన్నయ్య చిన్నతనం లో అల్లరి పిల్లాడుగా తన చిలిపి చేష్టలతో జీవిత పరమార్థాన్ని వివరించారని తెలిపారు. శ్రీకృష్ణుని ఆశీస్సులతో ప్రజలు సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని అల్లం వెంకటేశ్వర్లు ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో సార గొల్ల సంగె రాజ్ కుమార్, యాదవ సంఘం మండల ప్రధాన కార్యదర్శి నాగనబోయిన వెంకటేశ్వర్లు,అల్లం నాగేశ్వర్ రావు,బట్టు శ్రీనివాస్,అల్లం శ్రీకాంత్, తరాల వీరేష్ యాదవ్, జక్కుల కృష్ణ,నర్సింగం వెంకటేశ్వర్లు, బండి సంతోష్, ఐరొండ్ల మధు, తోడేటి వెంకటేశ్వర్లు, తోడేటి నరేష్,నాగన బోయిన శ్రీనివాస్, అల్లం గణేష్,అల్లం నిరంజన్, ఐరొండ్ల వీరన్న,నూకల హరి, కన్నెబోయిన రాకేష్, కోడి సాయి,తోడేటి మల్లేష్, బోడ నిఖిల్,వెలుగు కార్తీక్ తో పాటు పలువురు యువకులు పాల్గొన్నారు.

# విద్యుత్ షాక్ తో పూర్తిగా కాలిపోయిన గుడిసె

రేకార్డుతేగాని డొక్కాడని మా నిరుపేద బ్రతుకులు
ప్రభుత్వం ప్రభుత్వ అధికారులు ఆదుకోవాలని వేడుకున్న ఇంటి యజమాని
ప్రజా గొంతుక ప్రతినిధి/ డిండి:



విద్యుత్ షాక్ తో పూర్తిగా కాలిపోయిన పూరి గుడిసె డిండి మండలం ప్రతాప్ నగర్ గ్రామంలో విద్యుత్ షాక్ తో పూర్తిగా కాలిపోయిన పూరి గుడిసె అందులో ఉన్న బట్టలు సామాన్లు పూర్తిగా కాలిపోవడంతో దిక్కుతోచని పరిస్థితిలో ఉన్న ఇంటి యజమాని సారిక ఎల్లయ్య కుటుంబ సభ్యులు రేకార్డుతే గాని డొక్కారని కుటుంబాల ఇల్లు కాలిపోవడంతో దిక్కుతోచని స్థితిలో ఉన్న యజమాని కూలి నాలి చేసుకుంటూ జీవనం గడిపే వారమని విద్యుత్ షాక్ తో గుడిసె కాలిపోవడంతో దిక్కుతోచని స్థితిలో ఉన్నామని ఇంటి యజమాని సారిక ఎల్లయ్య అన్నారు నిరుపేద కుటుంబాలను ఆదుకోవాలని ప్రభుత్వ అధికారులను వేడుకున్నారు ప్రభుత్వపరంగా ఏదో ఒక విధంగా ఆర్థిక సహాయం చేయాలని ప్రభుత్వాన్ని అధికారులను కోరారు.

# సర్పంచులు లేక ఆగిన అభివృద్ధి

ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్




గ్రామాలలో సర్పంచులు లేక అభివృద్ధికి గ్రామాలు ఆమడదూరంలో ఉన్నాయి. గ్రామాలను పట్టించుకునే నాధుడే లేక గ్రామాలు వెలవెల బోతున్నాయి. వీధి దీపాలు గాని వాటర్ గాని డ్రైనేజీ వ్యవస్థ గాని ఇవన్నీ కూడా చూసేవారు లేక గ్రామాలను పట్టించుకునే నాధుడు లేక గ్రామాలు అన్నీ కూడా వెలవెలబోతున్నాయి. ఇప్పటికైనా ప్రభుత్వం త్వరగా గ్రామపంచాయతీ ఎన్నికల నిర్వహించాలని గ్రామాల్లోని ప్రజలు కోరుతున్నారు కొత్త సర్పంచులు వచ్చినట్టయితే గ్రామాల్లో స్థానికంగా ఉండి గ్రామ అభివృద్ధికి పని చేస్తారని ప్రజలు ఎదురు చూస్తున్నారు. గ్రామాలలో కొత్తగా బదిలీపై వచ్చిన కొందరు కార్యదర్శులు అక్కడ ఏం చేయాలో తెలవక అయోమయానికి గురవుతున్నారు ప్రజలు ఏమన్నా అడిగితే గ్రామపంచాయతీలలో డబ్బుల్లేవు మేము ఏమి చేయలేము అని చేతులెత్తేస్తున్నారు. ప్రభుత్వం తక్షణమే గ్రామపంచాయతీలకు ఎలక్షన్లు నిర్వహించాలని గ్రామల అభివృద్ధికి సహకరించాలని ప్రజలు కోరుతున్నారు.

## ఘనంగా శ్రీ కృష్ణ జన్మష్టమి...



ప్రజా గొంతుక న్యూస్/ జనగామ రూరల్:

మండలంలోని వడ్లకొండ గ్రామంలో ఘనంగా శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకలు జరిగాయి.వేడుకల్లో భాగంగా స్థానిక ఏబివిపి జిల్లా నాయకులు చిలువేరు హర్ష వర్ధన్ మాట్లాడుతూ శ్రీ కృష్ణుడు కేవలం భగవంతుడే కాదు నేటి మానవాళికి ఆదర్శప్రాయం,వారు చెప్పిన ధర్మ మార్గాలలో యువత అంత నడవాలి అని అన్నారు.ఈ కార్యక్రమంలో యాకూబ్ రాజు,రాము,బన్నీ,రాజు, కార్తీక్,కృష్ణతదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కోపోల్లు గ్రామంలో కృష్ణాష్టమి వేడుకలు ..



ప్రజా గొంతుక న్యూస్ గుర్రంపోడు ....

మండలంలోని కొప్పోల్ గ్రామంలో కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు శ్రీ పార్వతి బుగ్గ రామలింగేశ్వర స్వామి దేవాలయంలో లకిడికపూల్ ఇంటలిజెన్ససీఐ మాదాస్ శంకర్ గౌడ్ సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం గ్రామస్తులు శాలువాలతో సన్మానించారు సీతారామచంద్రస్వామి దేవాలయంలో కృష్ణాష్టమి వేడుకలు నిర్వహించారు కార్యక్రమంలో బ్రాహ్మణ పురోహితులు అన్నపర్తి శివాజీ శర్మ రామకృష్ణ శర్మ దేవాలయ కమిటీ చైర్మన్ అయితే గోని పరమేష్ గౌడ్ మాజీ సర్పంచులు లింగారెడ్డి శ్రీనివాస్ యాదవ్ మాజీ ఎంపీటీసీలు అయితగోని శంకర్ గౌడ్ ఆవుల వెంకన్న గ్రామస్తులు అయితే గొని సాంబయ్య గౌడ్ అయితగోని వెంకటేశం గౌడ్ కజ్జం నాగభూషణం అయితే గోని కృష్ణ గౌడ్ కొ్ట్ర రమేష్ నరేష్ పాల్గొన్నారు

## వైట్ నాగారంలో ఫీవర్ సర్వే



ప్రజా గొంతుక ప్రతినిధి/దుమ్ముగూడెం: నరసాపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని వైట్ నాగారం గ్రామంలో డాక్టర్ సుభాష్ ఆధ్వర్యంలో సోమవారం ఫీవర్ సర్వే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఇంటింటి సర్వే తో పాటుగా దోమల వలన వచ్చే హానికరమైన వ్యాధుల గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. అదేవిధంగా ఇంటి పరిసరాలలో ఉన్న నీటి నిల్వలను తొలగించి, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకొని, నీటి నిల్వలు లేకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని ప్రజలకు సూచించారు. అనంతరం గ్రామంలో వైద్య శిబిరాన్ని నిర్వహించి జ్వర పీడితులకు మలేరియా డెంగ్యూ రక్త పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆశ వర్కర్లు, ఏఎన్ఎంలు, హెల్త్ అసిస్టెంట్, హెల్త్ సూపర్వైజర్, తదితరులు పాల్గొన్నారు.

## గీతాశ్రమం లో ఘనంగా శ్రీ కృష్ణ జన్మా ష్టమి వేడుకలు



ప్రజా గొంతుక ప్రతినిధి/జనగామ(ఆగస్టు 26):

జనగామ జిల్లా కేంద్రంలోని గీతాశ్రమం లో సోమవారము శ్రీ కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ముందుగా దేవాలయ అధ్యక్షులు కోడిపాక ప్రభాకర్ సమక్షంలో ఆలయ పూజారి పూజలు నిర్వహించగా అనంతరం ఓం సాయి గార్డెన్స్ లో నిర్వహించిన కార్యక్రమములో వివిధ పాఠశాలల నుండీ వంద మంది విద్యార్థులు శ్రీకృష్ణ,గోపికా వేషధారణలతో పాల్గోని భగవద్గీత శ్లోకాల పఠనం చేశారు.మైత్రేయి నృత్య అకాడమీ సుకేష్ మాస్టర్ ఆధ్వర్యంలో విద్యార్తులు ప్రధర్శించిన సాంస్కృతిక నృత్య ప్రదర్శన ఎంతో కన్నుల పండుగగా నిర్వహించారు.రవికాంత్ వ్యాఖ్యానం చేయగా దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో విద్యార్తులకు బహుమతి ప్రధానం చేశారు.ఈ కార్యక్రమములో ఆలయ ప్రతినిధులు బాలరాజు,నాగరాజు,ధశరథం, రామకృష్ణ పాల్గొన్నారు.

## ఇల్లందకుంట మండల స్థాయిలో ఎస్ జి ఎఫ్ క్రీడోత్సవాలు



మండల విద్యాధికారి శ్రీనివాస్ రెడ్డి
ప్రజా గొంతుక న్యూస్ / జమ్మికుంట టౌన్

ఇల్లందకుంట మండల పరిధిలో ప్రభుత్వ, ప్రైవేటు, మోడల్ స్కూల్, కస్తూర్బా గాంధీ , మైనార్టీ, ఎం జె పి, బీసీ వెల్ఫేర్ రెసిడెన్షియల్ పాఠశాలలో చదివే విద్యార్థులకు ఆగస్టు 29 రోజున బాలురకు అండర్ 14 అండర్ 17 విభాగాలలో కబడ్డీ, కోకో, వాలీబాల్, పోటీలు ఉంటాయని,ఆగస్టు30న బాలికలకు అండర్ 14 అండర్17 విభాగాలలో కబడ్డీ,కోకో,వాలీబాల్ పోటీలు నిర్వహించబడునని మండల విద్యాధికారి కే శ్రీనివాస్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.. ఈ సందర్భంగా మండల విద్యాధికారి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ఇట్టి పోటీలలో పాల్గొను అండర్ 14 బాల బాలికలు 1జనవరి 2011 తర్వాత జన్మించి ఉండాలని, అండర్ 17 విభాగంలో 1జనవరి 2008 తర్వాత జన్మించి ఉండాలని,క్రీడాకారులందరూ విధిగా సంబంధిత పాఠశాల ప్రధానోపాధ్యాయుల నుండి పుట్టినరోజు ధ్రువీకరణ పత్రము, ఆధార్ కార్డు తీసుకుని రావాలని తెలిపారు.. కబడ్డీ క్రీడకు బరువులు అండర్14 బాలికలకు 48 కేజీ అండర్ 14 బాయ్స్ 51 కేజీ అండర్ 17 బాలురు,బాలికలు55 కిలోలు ఉండాలని తెలిపారు..క్రీడోత్సవాలు ఇల్లందకుంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల క్రీడా ప్రాంగణంలో నిర్వహించబడునని ఎంఈఓ శ్రీనివాస్ రెడ్డి తెలిపారు.

## గడ్డి మందు త్రాగి యువకుని ఆత్మహత్య

ప్రజా గొంతుక న్యూస్/ జమ్మికుంట టౌన్



గన్నుకుల గ్రామానికి చెందిన కాగిత సందీప్ తండ్రి సంపత్ 20 సంవత్సరాలు, గొల్ల గన్నుకుల మోడల్ స్కూల్లో ఇంటర్ సెకండియర్ చదువుతున్నాడు. గత కొద్ది రోజులుగా సందీప్ మానసిక స్థితి సరిగా లేక కడుపులో నొప్పి వస్తూ కాలేజీకి వెళ్లడం లేదని, నిన్న తేదీ25.08.2024 రోజునాడు కడుపులో విపరీతంగా నొప్పి వస్తుందని చెప్పగా సందీప్ తల్లిదండ్రులు చికిత్స గురించి జమ్మికుంటలోని విజయసాయి ఆసుపత్రికి తీసుకొని పోగా గడ్డి మందు త్రాగినాడని, చికిత్స ప్రారంభించగా చికిత్స పొందుతూనే నిన్ననే సాయంత్రం ఐదు గంటలకు సందీప్ మరణించినాడని, సందీప్ కడుపునొప్పి బాధ భరించలేక గడ్డి మందు త్రాగి ఆత్మహత్య చేసుకున్నాడని మృతుని తండ్రి సంపత్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించడం జరిగింది.

## శ్రీ సరస్వతి శిశు ఇంగ్లీష్ మీడియం లో వైభవంగా శ్రీ కృష్ణాష్టమి వేడుకలు




ప్రజా గొంతుక న్యూస్ / జమ్మికుంట టౌన్

సోమవారం రోజున శ్రీ సరస్వతీ శిశు మందిర్ ఇంగ్లీష్ మీడియం జమ్మికుంట పాఠశాలలో వైభవోపేతంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు జరిగినవి. శ్రీ సరస్వతీ శిశు మందిర్ లో విద్యతో పాటుగా మన సంస్కృతి సంప్రదాయాలు మన విలువలను నేర్పించడం జరుగుతుంది. ఈ వేడుకలలో శ్రీకృష్ణుడు గోపిక,యశోదలు వేషధారణలో సుమారుగా 100 మంది చిన్నారులు పాల్గొన్నారు. చిన్నారులు శోభాయాత్రతో జమ్మికుంట పురవీధుల్లో ఇచ్చిన మన సాంప్రదాయ కోలాటం, చిరుతల భజన, యోగ చాప్ , వివిధ నృత్య ప్రదర్శనలు ప్రజలను ఎంతో ఆకట్టుకున్నాయి. చిట్టి రెడ్డి శ్రీనివాస్ రెడ్డి కార్యక్రమ విశిష్టత తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సమితి అధ్యక్షులు ఆవాల రాజి రెడ్డి, కార్యదర్శి ఆకుల రాజేందర్, ప్రబంధకారిణి, అధ్యక్షులు శీలం శ్రీనివాస్, కార్యదర్శి దాసరి రవీందర్, సభ్యులు బాదం రమేష్, రవికంటి నీలకంఠం, కేతిపల్లి మాధవ రెడ్డి, పేరెంట్స్ ,ఆచార్యులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నట్లు పాఠశాల ప్రధానాచార్యులు గుడికందులు సుదర్శన్ తెలిపినారు.

## విద్యుత్ షాక్ తో ఆవు మృతి

ప్రజా గొంతుక ప్రతినిదిబచ్చన్నపేట మండలం.



జనగామ జిల్లా బచ్చన్నపేట మండలంలోని కొడువటూరు గ్రామంలో నడిగోట్టు సురేష్, పాలు ఇచ్చే ఆవు ప్రమాదవశాత్తు ట్రాన్స్ఫార్మర్ దగ్గర కరెంట్ షాక్కు గురై అక్కడికక్కడే మృతి చెందింది, కండ్ల ముందు ఆవు చనిపోవడంతో సురేష్ ఆవేదన వ్యక్తం చేశారు, సుమారు 90 వేల రూపాయలు ఆవు చనిపోవడంతో, ప్రభుత్వం మా కుటుంబాన్ని ఆదుకోవాలని అన్నారు.

## మురుగు కాలువని కబ్జా చేస్తున్న... పట్టించుకోని పాలకవర్గం.

పలుమార్లు మున్సిపల్ అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ ఫలితం శూన్యం.
చిన్నపాటి వర్షానికి రోడ్లన్నీ జలమయమవుతున్నటువంటి పరిస్థితి.
వరద నీరు డ్రైనేజీలోకి పోకుండా సీజ్ చేస్తున్నటువంటి షాప్ యజమానులు.

ప్రజా గొంతుక న్యూస్ / జమ్మికుంట టౌన్

జమ్మికుంట మున్సిపాలిటీలో సమస్యల వలయం కొట్టుమిట్టాడుతూ ఉన్నది, చిన్నపాటి వర్షాలకి రోడ్లన్నీ జలమయం అవుతూ మోటార్ వాహనాలకు పాదాచారులకు ఇబ్బందికరంగా మారుతున్నది. వరద నీరు డ్రైనేజీలోకి పోకుండా షాప్ యజమానులు మొత్తం సీజ్ చేస్తూ న్నప్పటికి మున్సిపల్ పాలకవర్గం చోద్యం చూస్తున్నటువంటి పరిస్థితి. పలుమార్లు అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ తూతూ మంత్రం చర్యలు కూడా తీసుకోలేనటువంటి పరిస్థితి. జమ్మికుంట మెయిన్ రోడ్ లో ఉన్నటువంటి మురుగు కాలువ మొత్తం కబ్జాకు గురి అయ్యి రోడ్డుపై ఉన్నటువంటి వరద నీరు డ్రైనేజీ లో కి ఫోనటువంటి దుస్థితి ఏర్పడింది. చిన్న వానకే రోడ్డు మొత్తం జలమయం అవుతున్నటువంటి డ్రైనేజీ సమస్యలను ఇప్పటికైనా అధికారులు స్పందించి డ్రైనేజీ పై వేసినటువంటి ర్యాంపులను మెట్లను తొలగిస్తే రోడ్డుపై ఉన్నటువంటి వరద నీరు వెళ్లడానికి వీలుగా ఉంటుందని ప్రజలు వాహనదారులు అభిప్రాయపడుతున్నారు...

# సభ్యత్వ నమోదు ప్రతిష్టాత్మకంగా తీసుకోవాలి


నిర్మలాదేవి మహిళా మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి
ప్రజా గొంతుక న్యూస్ / జమ్మికుంట టౌన్



బిజెపి కార్యకర్త ప్రతి ఒక్కరూ సభ్యత్వ నమోదును ప్రతిష్టాత్మకంగా తీసుకోవాలని మహిళా మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నిర్మలా దేవి కార్యకర్తలకు సూచించారు.జమ్మికుంట పట్టణ బీజేపీ అధ్యక్షుడు జీడి మల్లేష్ అధ్యక్షతన సభ్యత్వ నమోదు కార్యశాల జమ్మికుంటలో జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా వచ్చిన మహిళా మోర్చ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నిర్మల దేవి మాట్లాడుతూ ప్రతి ఆరు సంవత్సరలకు సభ్యత్వ నమోదు కార్యక్రమం ఉంటుందని, సభ్యత్వ నమోదు చేయడం కార్యకర్త తన హక్కు భావించాలని తెలియజేశారు. ఇప్పుడు సభ్యత్వం తీసుకున్న కార్యకర్తలు ఆరు సంవత్సరాల వరకు మళ్లీ సభ్యత్వం తీసుకోవాల్సిన అవసరం లేదని అన్నారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి పార్టీ సభ్యత్వ నమోదును ప్రతిష్టాత్మకంగా తీసుకున్నదని కావున ప్రతి కార్యకర్త ఈ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొని పెద్ద ఎత్తున సభ్యత్వం చేయించాలని కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. నరేంద్ర మోడీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను తెలియజేస్తూ ప్రతి పోలింగ్ బూత్ లో 200 పైచిలుకు సభ్యత్వాలు అయ్యే విధంగా బీజేపీ కార్యకర్తలు కృషి చేయాలని అన్నారు. బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు ఎర్రబెల్లి సంపత్ రావు మాట్లాడుతూ నరేంద్ర మోడీ పరిపాలన పట్ల ప్రజలు సానుకూలంగా ఉన్నారని, మొన్న జరిగిన పార్లమెంటు ఎన్నికల్లో బిజెపికి వచ్చిన ఓట్లు, సీట్లు దానికి నిదర్శమని గుర్తు చేశారు. 11 కోట్ల పైచిలుకు సభ్యత్వంతో ప్రపంచంలోనే అతిపెద్ద రాజకీయ పార్టీగా బిజెపి ఉన్నదని, గతంలో కంటే ఎక్కువ సభ్యత్వం నమోదు చేయాలని కార్యకర్తలకు సంపత్ రావు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మహిళా మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నిర్మలాదేవి, జిల్లా బిజెపి ఉపాధ్యక్షులు ఎర్రబెల్లి సంపత్ రావు, పట్టణ అధ్యక్షుడు జీడి మల్లేష్,పల్లపు రవి, ఠాగూర్ రాజేష్ ,కైలాస కోటి గణేష్, అప్పం మధు యాదవ్, మోతే స్వామి, తూడి రవిచందర్ రెడ్డి, కొమ్ము అశోక్, మోడం రాజు, బల్సుకూరి రాజేష్, ఠాగూర్ రాకేష్, గిరవేణి విజేందర్, గండికోట సమ్మయ్య, కొండ్లె నాగేష్, ఉడుగుల రవికుమార్, బూరుగుపల్లి రాము, ఉడుగుల రవికుమార్, ఎండి హబీబ్, ఉడుగుల మహేందర్, పొనగంటి రవీందర్, ముకుందం సుధాకర్, బచ్చు శివకుమార్, అప్పాల రవీందర్, కొండపర్తి ప్రవీణ్, ఎర్ర వెంకటేష్, కన్నబోయిన బద్రి, నాగపురి విజయ్, యాంసాని సమ్మయ్య, తాళ్ల పెల్లి తిరుపతి, దార కృష్ణ, కేశ స్వరూప, కనుమల్ల లక్ష్మి, శ్రీవర్తి అఖిల్, బిమానదుని రోషన్, సృజన- రామస్వామి, సిరియాల విజయ్, తదితరులు పాల్గొన్నారు.

## హుజూరాబాద్ లో సైతం హైడ్రా తరహాలో చర్యలు తీసుకోవాలి

రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ,రవాణా శాఖ మంత్రి వర్యులు పొన్నం ప్రభాకర్ విన్నవించిన యూత్ కాంగ్రెస్ నాయకులు టేకుల శ్రావణ్
ప్రజా గొంతుక న్యూస్ / జమ్మికుంట టౌన్





హుజూరాబాద్ మండలం,పట్టణంలో అక్రమ నిర్మాణాలు యదేచ్ఛగా జరుగుతున్నాయని జిల్లా,మండల అధికారులకు ఫిర్యాదు చేసిన ఫలితం లేకపోవడంతో అక్రమ నిర్మాణాల పట్ల హైడ్రా తరహాలో చర్యలు తీసుకోవాలని రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ రవాణా శాఖ మంత్రి వర్యులు పొన్నం ప్రభాకర్ యువజన కాంగ్రెస్ నాయకులు టేకుల శ్రావణ్ ఫిర్యాదు చేశారు.అనంతరం వారు మాట్లాడుతూ...హుజురాబాద్ మండలం మరియు పట్టణంలో అక్రమ నిర్మాణాలు యదేచ్ఛగా జరుగుతున్నాయని అక్రమార్కులు గత ప్రభుత్వ పెద్దల ప్రోద్భలంతో అనేక అక్రమ నిర్మాణాలు చేపట్టారని అన్నారు.హుజురాబాద్ మండలంలోని పెద్దపాపయ్యపల్లి గ్రామంలో పూర్తిగా నిబంధనలకు విరుద్ధంగా పలు ఫంక్షన్ హాళ్లు,పాల ఉత్పత్తుల డైయిరి లు,ఏజెన్సీలు,రైస్ మిల్లులు,రెసిడెన్షియల్ అనుమతులు తీసుకొని కమర్షియల్ ఇండ్ల నిర్మాణాలు,చెరువులను కుంటలను ఆక్రమించుకొని చాలా వరకు అక్రమ నిర్మాణాలు జరుగుతున్నాయని అదే విధంగా హుజూరాబాద్ పట్టణంలో పలు గంగోనికుంట,మోడల్ చెరువు,చంద్రవోనికుంట,వరంగల్ రోడ్డులోని ప్రధాన రహదారికి అనుకొని కొంత మంది రియల్ ఎస్టేట్ వ్యాపారులు దళితుల భూమిని కబ్జాలు చేసి నాలాను ఆక్రమించుకొని భూములు క్రయ,విక్రయాలు చేపడుతున్నారని పలు నిర్మాణాలు మరియు నిబంధనలకు విరుద్ధంగా రియల్ ఎస్టేట్ చేస్తున్నారని సంబంధిత అధికారులకు ఎన్ని పిర్యాదులు చేసిన పట్టించుకోకుండా తుతూ మంత్రంగా విచారణలు,నోటీసుల పేర్లతో కాలయాపన చేస్తూ ఏ మాత్రం చర్యలు తీసుకోవడం లేదని ఇటీవల మంత్రి పొన్నం ప్రభాకర్ ఒక వీడియో సందేశంలో అక్రమ నిర్మాణాల పట్ల చర్యలు తీసుకుంటామని తెలపడంతో ఫిర్యాదు చేశామని హుజూరాబాద్ లో సైతం హైడ్రా(హైదరాబాద్ డిజాస్టర్ రెస్పాన్స్ అండ్ అసెట్స్ మానిటరింగ్ అండ్ ప్రోటెక్షన్) చర్యలు చేపట్టాలని చెరువులు,కుంటలు ఆక్రమించిన వారిపై తగు చర్యలు తీసుకోవాలని కోరారు.

## గ్రామాలల్లో కుంటుపడిన అభివృద్ధి.

-సర్పంచులు లేక సమస్యల నిలయంగా గ్రామాలు.
శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, ఆగస్టు 26:




మెదక్ జిల్లా. గ్రామాలను పట్టించుకునే నాధుడే లేక గ్రామాలు బోసిపోతున్నాయి. వీధి దీపాలు, డ్రైనేజీ వ్యవస్థ, పారిశుద్ధ్యం, త్రాగునీటి సమస్య, ఇలాంటి అనేక సమస్యలతో సతమధోత్తమవుతున్న గ్రామాల ప్రజలు, గ్రామపంచాయతీ ఎన్నికల ద్వారా కొత్తగా ఎన్నికైన సర్పంచుల ద్వారా గ్రామాలలో స్థానికంగా ఉండి సర్పంచ్ గ్రామ ప్రజల సమస్యలను పరిష్కరించడానికి, గ్రామాల అభివృద్ధి జరుగుతుందని ప్రజలు భావిస్తున్నారు. కార్యదర్శిలను గ్రామపంచాయతీలో నియమించినప్పటికీ వారు ఏం చేయాలో అర్థం కాని పరిస్థితి నెలకొంది. గ్రామాల్లోని ప్రజలు స్పెషల్ ఆఫీసర్లుగా వచ్చిన కార్యదర్శులను గ్రామాలలోని ప్రజలు, గ్రామస్తులు అడగగా గ్రామపంచాయతీలలో డబ్బుల కొరత ఉన్నందున మేమేమీ చేయలేము అని సమాధానం చెబుతున్నారు. తక్షణమే గ్రామాలలోని ప్రజల శ్రేయస్సు, సంక్షేమానికై రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పంచాయతీ ఎన్నికలను నిర్వహించాలని గ్రామాలలోని ప్రజలు,గ్రామస్తులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు.

## ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కలిసిన దండు మల్కాపురం అఖిలపక్షం నేతలు

ప్రజా గొంతుకుని చౌటుప్పల్



యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండల్ దండు మల్కాపురం గ్రామంలోని సర్వే నెంబర్ 786 భూమి గురుంచి సోమవారం రోజున గ్రామ అఖిలపక్షం తరపున ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి ని కలవడం జరిగింది ఇట్టి భూమిని అన్ని వర్గాల వారికి ఉపయోగపడే విధంగా భవిష్యత్తు అవసరాల కు అనుగుణంగా ఉండే విధంగా అన్ని వర్గాల వారు నిర్ణయించిన ప్రకారంగా కేటాయింపు చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది.అదేవిధంగా పురాతన హనుమాన్ టెంపుల్ నిర్మాణానికి కూడా సహకరిస్తానని హామీ ఇవ్వడం జరిగింది.ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కి దండు మార్కాపురం గ్రామ ప్రజలందరు ధన్యవాదాలు తెలియజేశారు.

## శ్రీకృష్ణ జన్మాష్టమిరోజున శ్రీ కృష్ణ ప్రతిమను కొలువు

### బచ్చన్నపేట లో వైభవంగా శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకలు

ప్రజా గొంతుక/
బచ్చన్నపేట మండలం



త్రైత సిద్ధాంత ప్రబోధ సేవాసమితి ఇందూ జ్ఞాన వేదిక ఆధ్వర్యం లో , బచ్చన్నపేట మండల కేంద్రంలోని శ్రీకృష్ణ జన్మాష్టమిరోజున శ్రీ కృష్ణ ప్రతిమను కొలువు దీర్చి 9 రోజులు నిత్య పూజలు చేసి 9 వ రోజు నా మంగళవారం శ్రీ కృష్ణ స్వామి ఊరేగింపు కార్య క్రమం ఘనంగా జరుగుతుంది బచ్చన్నపేట పురవిదుల నుండి హైస్కూల్ వరకు తిరిగి వేదిక ప్రాంగణం వరకు వస్తుంది మధ్యాహ్నం 1 గంటల నుండి సాయంత్రం 5 వరకు భక్తుల కోలాటాలు తో, సన్నయిల తో , భగవద్గీత శ్లోక నినాదాల తో , జయ జయ ధ్వానాల మధ్య ఊరు ఎరిగింపు జరుగుతుంది అని కమిటీ అధ్యక్షులు ఇమ్మడి శ్రీనాథ్ తెలిపారు

ఈ కార్యక్రమం లో త్రైత సిద్ధాంత ప్రబోధ సేవా సమితి ఇందూ జ్ఞాన వేదిక జనగామ కమిటీ అధ్యక్షుడు శ్రీనాథ్ శ్రేష్టి, చేర్యాల కమిటీ అధ్యక్షులు తాటికొండ పంచాంక్షారీ లావణ్య, జనగామ కమిటీ సభ్యులు కొన్నే ఉపేందర్ నాగలక్ష్మి, కొన్నే వెంకటేష్, లావణ్య, అల్వాలరాజు, దేవరకొండ మల్లేష్, బాలరాజు,సిద్దేశ్వర్, కర్రె నరేష్ తదితరులు,పాల్గొన్నారు.

## 16ఏండ్లు... 34సార్లు...

అత్యవసర సమయంలో రక్తదానంతో ఎంతో మందికి ఆదర్శంగా నిలుస్తున్న హెడ్ కానిస్టేబుల్ రమేష్



ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట: 16ఏండ్ల కాలంలో 34సార్లు అత్యవసర సమయంలో రక్తదానం చేసి ఎందరో ప్రాణాలను నిలిపి ఎంతో మంది ఆదర్శంగా నిలుస్తున్నారు సూర్యాపేటకు చెందిన హెడ్ కానిస్టేబుల్ పాలెల్లి రమేష్..ఏ పాజిటివ్ రక్తం కావాల్సిన వారికి అందుబాటులో ఉంటూ అత్యవసర సమయాల్లో రక్తదానం చేస్తూ తన వంతు సమాజ చేస్తున్నారు రమేష్..కరోన సమయంలో ఒకే ఏడాదిలో నాలుగు సార్లు రక్తదానం చేయగా రక్త కొరత లేకుండా సోషల్ మీడియా లో అన్ని రకాల గ్రూప్ లకు చెందిన వివిధ వర్గాలకు చెందిన వారితో గ్రూప్ ఏర్పటూ చేసి రక్తదానం చేసేందుకు నిత్యం అందుబాటులో ఉండే విదంగా తన వంతు ప్రయత్నాలు చేస్తున్నారు.. అదే విదంగా ప్రతి సంవత్సరం అనాథ పిల్లలకు ఉచిత నోట్ బుక్స్ అందిస్తూన్నారు. అంతేకాకుండా ఇంటింటికి తిరిగి పాత బట్టలను సేకరించి అనాథ ఆశ్రమంలో ఉన్న వారికి అందించి తన దౌతృత్వాన్ని చాటుకుంటున్నడు.. ఖాళీ సమయాల్లో వంట చేస్తూ వచ్చిన ఆదాయంతో చదువుకోలేని పేద పిల్లలను చదివిస్తూ సేవ గుణాన్ని చాటుకుంటున్నారు.. అవయవ దానంపై ప్రజలలో అవగాహన కల్పిస్తూ అవయవాలు దానం చేసేందుకు ముందుకు వచ్చేలా తన వంతు కృషి చేస్తున్నారు..హైదరాబాద్ కు చెందిన జీవన్ ధర్ సంస్థకు తన మరణాంతరం అవయవాలను దోనెట్ చేసేందుకు అగ్రిమెంట్ సైతం అందించారు రమేష్..

## సర్పంచులు లేక ఆగిన అభివృద్ధి



ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్

గ్రామాలలో సర్పంచులు లేక అభివృద్ధికి గ్రామాలు ఆమడదూరంలో ఉన్నాయి. గ్రామాలను పట్టించుకునే నాధుడే లేక గ్రామాలు వెలవెల బోతున్నాయి. వీధి దీపాలు గాని వాటర్ గాని డ్రైనేజీ వ్యవస్థ గాని ఇవన్నీ కూడా చూసేవారు లేక గ్రామాలను పట్టించుకునే నాధుడు లేక గ్రామాలు అన్నీ కూడా వెలవెలబోతున్నాయి. ఇప్పటికైనా ప్రభుత్వం త్వరగా గ్రామపంచాయతీ ఎన్నికల నిర్వహించాలని గ్రామాల్లోని ప్రజలు కోరుతున్నారు కొత్త సర్పంచులు వచ్చినట్టయితే గ్రామాల్లో స్థానికంగా ఉండి గ్రామ అభివృద్ధికి పని చేస్తారని ప్రజలు ఎదురు చూస్తున్నారు. గ్రామాలలో కొత్తగా బదిలీపై వచ్చిన కొందరు కార్యదర్శులు అక్కడ ఏం చేయాలో తెలవక అయోమయానికి గురవుతున్నారు ప్రజలు ఏమన్నా అడిగితే గ్రామపంచాయతీలలో డబ్బుల్లేవు మేము ఏమి చేయలేము అని చేతులెత్తేస్తున్నారు. ప్రభుత్వం తక్షణమే గ్రామపంచాయతీలకు ఎలక్షన్లు నిర్వహించాలని గ్రామల అభివృద్ధికి సహకరించాలని ప్రజలు కోరుతున్నారు.

## నిరుపేద వికలాంగులకు చేయూతనందించి, మానవత్వం చాటుకున్న ప్రజా నేస్తం ఫౌండేషన్ సభ్యులు.



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి: కె అనిల్ కుమార్, ములుగు.

ములుగు ఆగస్టు 26: ములుగు పట్టణంలోని మార్కెట్ ఏరియాకు చెందిన, వికలాంగ నిరుపేద దంపతులు శ్రీను, శోభ కుటుంబానికి స్థానిక ప్రజా నేస్తం ఫౌండేషన్ స్వచ్ఛంద సేవ సంస్థ వారు నిత్యవసర సరుకులను అందించి, ఆ కుటుంబానికి కొండంత ధైర్యాన్ని కల్పించారు. అదేవిధంగా లక్నవరం అందాలను తిలకించడానికి దూర ప్రాంతాల నుంచి వచ్చే యాత్రికులకు, గూగుల్ మ్యాప్ లో జంగాలపల్లి, కన్నాయి గూడెం మీదుగా తప్పుగా చూపెడుతుంది, దీని ద్వారా యాత్రికులు ఇబ్బంది పడాల్సి వస్తుందనీ,దీనిని గమనించిన ఫౌండేషన్ నిర్వాహకులు జంగాలపల్లి క్రాస్ రోడ్ అంగడి వద్ద, లక్నవరం జలాశయానికి వెళ్లే సి ఎన్ ఎన్ సూచిక బోర్డును ఏర్పాటు చేయడం జరిగింది, ప్రజా నేస్తం ఫౌండేషన్ చేస్తున్న పలు కార్యక్రమాల పట్ల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ, నిర్వాహకులను అభినందిస్తున్నారు.

ఈ కార్యక్రమంలో ప్రజా నేస్తం ఫౌండేషన్ స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షులు ఎండి చాంద్ పాషా, ఉపాధ్యక్షులు ఎం ప్రకాష్, ఫౌండేషన్ సభ్యులు సిహెచ్ సతీష్, ఏ రాజమౌళి, ప్రతాప్, టి శ్రీధర్, వి సురేందర్, ఏ వినయ్, తదితరులు పాల్గొన్నారు.




## ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు

పాల్గొన్న ఆల్ఫోన్సో స్కూల్ విద్యార్థులు
ప్రజా గొంతుక న్యూస్ రామకృష్ణాపూర్ :



రామకృష్ణాపూర్ లోని కాకతీయ కాలనీలో ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు చేసుకున్నారు అందులో కాలనీ వాసులు అందరు కూడా పాల్గొని ఉట్టి కొట్టి సంబరాలు చేసుకున్నారు ఈ కార్యక్రమంలో బీజేవైఎం టౌన్ ప్రెసిడెంట్ కున్సత్ సంతోష్ రామ్ మరియు కాలనీవాసులు చిన్నపిల్లలు అందరు పాల్గొన్నారు

# జూట్ బ్యాగ్ తయారీ మహిళలకు సర్టిఫికేట్ లు అందజేత

**ప్రజా గొంతుక/ సిద్ధిపేట**



మిట్టపల్లి లో జూట్ బ్యాగ్ తయారీపై ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ స్కిల్ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్ నిర్వహించారు. భారత ప్రభుత్వ ఎం ఎస్ ఎం ఈ మంత్రిత్వ శాఖను స్పాన్సర్ చేశారు మిట్టపల్లి లో నాలుగు వారాలు కొనసాగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్నావారు జూట్ లంచ్ బ్యాగ్‌లు జూట్ పౌచ్ జూట్, జూట్ ఫోల్డర్‌లు జూట్ లగేజ్ బ్యాగ్‌లు జూట్ ల్యాప్‌టాప్ బ్యాగ్‌ల తయారీ గురించి తెలుసుకొని సర్టిఫికేట్ పంపిణీ కార్యక్రమం నిన్న నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శ్రీ దశరథ్ ఐఇడిఎస్ ,ఎం ఎస్ ఎం ఈ, డీఎఫ్ఓ బాలనగర్ హాజరయ్యి ఫీడ్‌బ్యాక్‌లో, పాల్గొన్నారు తన సొంత గ్రామమైన మిట్టపల్లిలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించినందుకు శ్రీ దశరథ్‌కు మిట్టపల్లి గ్రామస్తులు ధన్యవాదాలు తెలిపారు. తమ గ్రామంలో తొలిసారిగా ఈ కార్యక్రమం నిర్వహించినాట్లు ఆయన తెలిపారు. జూట్ బ్యాగ్ వ్యాపారాన్ని ప్రారంభించడం పట్ల తమకు నమ్మకం ఉందని, ప్లాస్టిక్‌కు ప్రత్యామ్నాయంగా జూట్ బ్యాగులను అందించడం ద్వారా నో ప్లాస్టిక్ విప్లవంలో భాగం కావాలని ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారిని అన్నారు శ్రీ దశరథ్ విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ వివిధ ఎం ఎస్ ఎం ఈ పథకాలు, ప్రాజెక్ట్ రిపోర్టు తయారీ వారి వ్యాపారాన్ని ప్రారంభించడానికి నమోదు ప్రక్రియ గురించి వివరించారు కొత్త పథకం పీఎం విశ్వకర్మ గురించి వివరించారు ఈ పథకాన్ని , ప్రేరేపించి. సర్టిఫికెట్లను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో శాశ్రీత్ ఎంటర్ ప్రైజేస్ గడ్డం సుదర్శన్ కిరణ్మయి చారి పలువురు పాల్గొన్నారు

# ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు

**ప్రజా గొంతుక ప్రతినిధి బచ్చన్నపేట మండలం.**



జనగామ జిల్లా బచ్చన్నపేట మండలంలోని బండనాగరం గ్రామంలో శ్రీ కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు, కృష్ణుని,వేషధారణలో పల్లపు రామకృష్ణ, ఉట్టి కొట్టాడు, రామలింగేశ్వర స్వామి భజన మండలి ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించి అనంతరం పూజారి జంగిలి అంజనేయులు మాట్లాడుతూ, నాడు భక్తులు పగలంతా ఉపవాసం ఉండి, సాయంత్రం శ్రీకృష్ణుని పూజిస్తారు,శ్రావణ మాసంలో లభించే పళ్ళు, అటుకులు, బెల్లం కలిపిన వెన్న, పెరుగు, మీగడ స్వామికి నైవేద్యంగా పెడతారు,ఊయల కట్టి అందులో శ్రీకృష్ణ విగ్రహమును పడుకోబెట్టి ఊపుతూ రకరకాల పాటలు కీర్తనలు పాడతారు,పుర వీధుల్లో ఎత్తుగా ఉట్లు కట్టి పోటీపడి వాటిని కొడతారు అందుకే ఈ పండుగని 'ఉట్ల పండుగ' లేదా 'ఉట్ల తిరునాళ్ళుఅని పిలుస్తారు.భక్తిశ్రద్ధలతో శ్రీకృష్ణ జయంతి వ్రతంగా ఆచరిస్తే గోదానం చేసిన ఫలితం, కురుక్షేత్రంలో సువర్ణదానం చేసిన ఫలం దక్కుతుందని బ్రహ్మాండ పురాణం చెప్పింది, కలియుగంలో కల్మషాల్ని హరించి, పుణ్యాల్ని ప్రసాదించే పర్వదినం ఇదని కూడా వివరించింది,దుష్టశిక్షణ శిష్ట రక్షణఅన్న గీతోపదేశంతో మానవాళికి దిశనిర్దేశం చేశారు, కృష్ణభగవానుడుమహాభారత యుద్ధాన్ని ముందుండి నడిపించిన మార్గదర్శి ఆయన మహా భాగవతం కథలను విన్నాదృశ్యాలను తిలకించినా జీవితానికి సరిపడా విలువలెన్నో బోధపడతాయి ఆ కావ్యం ఇప్పటి పరిస్థితులకు ఒక మార్గదర్శకంగా ఉండటం కృష్ణుడి మహొన్నత వ్యక్తిత్వానికి, ఆయన లీలలకు అద్దం పడుతోంది. ద్వాపరయుగంలో జన్మించిన కృష్ణుడు నేటి కలియుగానికి ఆదర్శంగా నిలుస్తున్నారు అందుకే ఆయన్ను అందరూ తమ ఇష్టదైవంగా కొలుస్తున్నారు,వివిధ రూపాల్లో, సంప్రదాయాలతో భక్తిప్రపత్తులతో కృష్ణుడిని కొలుస్తున్న ఆయా రాష్ట్రాల వారి సంప్రదాయాలు మన భారతీయ సంస్కృతికి విలక్షణమైన అందాన్ని తెస్తాయి, అని అన్నారు, ఈ కార్యక్రమంలో, పూజారి జంగిలి శ్రీరామ్, దామెర సురేష్, మన పెళ్లి బాలరాజు, సిద్ధులు, ఇజ్జగిరి నారాయణ, బత్తిని బాల మల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.